



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

మంగళవారం, అక్టోబర్ 22, 2024

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-




## సహించేది లేదు..

### చట్టాన్ని చేతిలోకి తీసుకునేవారిపై కఠిన చర్యలు..

### భావోద్వేగాలు రెచ్చగొట్టాలని కొందరి ప్రయత్నం

**శాంతిభద్రతలు ఉంటేనే పెట్టుబడులు వస్తాయి.. ఈ విషయంలో రాజీ లేని కృషి చేస్తున్న పోలీసులు**

**అమరవీరుల కుటుంబాలకు అండగా ఉంటాం.. విధినిర్వహణలో మృతిచెందే కానిస్టేబుల్..**

**కుటుంబానికి కోటి పరిహారం, ఐపీఎసకు 2కోట్లు**

**పోలీస్ అమరవీరుల సంస్మరణదినోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్ వ్యాఖ్యలు**

**మంచిరేవులలో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ఏర్పాటుకు ఉత్తర్వులు.. శంకుస్థాపన చేసిన సీఎం**

హైదరాబాద్, అక్టోబరు 21 : నేరాలకు పాల్పడే వారిని తామే శిక్షించాలని కొందరు ప్రయత్నిస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అది సరైంది కాదని, అందుకోసం పోలీస్ వ్యవవస్థ ఉందని చెప్పారు. చట్టాన్ని చేతిలోకి తీసుకునే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు చేపడతామని హెచ్చరించారు. కొందరు భావోద్వేగంతో, ఉన్మాదంతో మందిరాలపై, మసీదులపై దాడి చేసి.. రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముత్యాలమ్మ గుడిలో జరిగిన ఘటనపై పోలీసులు వెంటనే స్పందించి బాధ్యులను అరెస్ట్ చేశారని గుర్తు చేశారు. తప్పిదాలకు పాల్పడే వారిని ఏ మాత్రం ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. సోమవారం గోషామహల్ పోలీస్ స్టేడియంలో జరిగిన పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ వేడుకలకు సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయారు. పోలీస్ అమర వీరుల స్తూపానికి నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశంలో 140 కోట్ల మంది ప్రజలు గుండెలపై చేయి వేసుకొని ప్రశాంతంగా నిద్ర పోతున్నారంటే దానికి కారణం పోలీసు లేనన్నారు. ఏ రాష్ట్రమైనా అభివృద్ధి పథంలో ముందుకెళ్లాలంటే శాంతి భద్రతలు అత్యంత కీలకమని, శాంతిభద్రతలు లేకపోతే పెట్టుబడులు రావని అన్నారు. తెలంగాణ పోలీసులు శాంతిభద్రతల విషయంలో రాజీ పడటం లేదని అభినందించారు. కేఎస్ వ్యాస్, పరదేశి నాయుడు, ఉమేషచంద్ర, కృష్ణప్రసాద్ వంటి వందలాది మంది పోలీసు అధికారులు అమరులై శాంతిభద్రతలను కాపాడటంలో స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు.

**ఆర్థికసాయంతో ఆదుకుంటాం..**

పోలీస్ అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని, తగిన ఆర్థికసాయం అందించి ఆదుకుంటుందని సీఎం భరోసా ఇచ్చారు. విధినిర్వహణలో అమరులయ్యే పోలీస్ సిబ్బంది కుటుంబ సభ్యులకు.. కానిస్టేబుల్ నుంచి ఏఎస్సై వరకు కోటి రూపాయలు, ఎస్సై, ఇన్‌స్పెక్టర్‌కు రూ.1.25 కోట్లు, డీఎస్పీ, అడిషనల్ ఎస్పీలకు రూ.1.50 కోట్లు, ఎస్పీ, ఆపై స్థాయి ఐపీఎస్ కుటుంబాలకు రూ.2 కోట్ల ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించారు. శాశ్వత అంగవైకల్యం ఏర్పడితే కానిస్టేబుల్ నుంచి ఏఎస్సై వరకు రూ.50 లక్షలు, ఎస్సై, ఇన్‌స్పెక్టర్, డీఎస్పీ, అడిషనల్ ఎస్పీలకు రూ.60 లక్షలు, ఎస్పీ, ఆ పైస్థాయి ఐపీఎసలకు కోటి రూపాయల సహాయం అందిస్తామన్నారు. తాత్కాలిక వైకల్యం బారిన పడే సిబ్బందిలో కానిస్టేబుల్ నుంచి అడిషనల్ ఎస్పీ స్థాయి వరకు రూ.10 లక్షలు,

(మిగతా 2వ పేజీలో)

## గ్రూప్-1 వాయిదాకు సుప్రీం నిరాకరణ..



### పరీక్షల వాయిదా, జీవో 29 రద్దు పిటిషన్‌పై జోక్యం చేసుకోం

### అభ్యర్థులు పరీక్షా కేంద్రాల వద్ద ఉండగా స్టే ఇవ్వలేం

### పిటిషనర్లకు తేల్చిచెప్పిన సర్వోన్నత న్యాయస్థానం

### ఫలితాలకు ముందే విచారణ పూర్తికి హైకోర్టుకు ఆదేశం

న్యూఢిల్లీ, అక్టోబరు 21 : తెలంగాణలో గ్రూప్-1 పరీక్షల వాయిదా, జీవో రద్దుపిటిషన్‌పై జోక్యం చేసుకోలేమని, మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది. ఫలితాల వెల్లడికి ముందే విచారణను ముగించాలని తెలంగాణ హైకోర్టును ఆదేశించింది. తమ తుది తీర్పునకు లోబడే నియామకాలు జరపాల్సి ఉంటుందంటూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వుల్లో స్పష్టంగా వెల్లడించిన విషయాన్ని సుప్రీం ధర్మాసనం గుర్తుచేసింది. తెలంగాణలో గ్రూప్-1 పరీక్షలను వాయిదా వేయాలని, జీవో 29ని రద్దు చేయాలని కోరుతూ పోగుల రాం బాబు అనే అభ్యర్థి గత శుక్రవారం సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పరీక్షల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించట్లేదని, ప్రభుత్వం తెచ్చిన జీవో వల్ల తాము నష్టపోతున్నామని తన పిటిషన్‌లో పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వంతోపాటు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ఇందులో ప్రతివాదులుగా చేర్చారు. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం సోమవారం ఈ పిటిషన్‌ను విచారించింది. ఇప్పటికే అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారని, ఇలాంటి సమయంలో స్టే ఎలా ఇస్తామని ప్రశ్నించింది. ఇప్పుడు స్టే ఇవ్వడం

(మిగతా 2వ పేజీలో)



## చంగ్ ఏ చంగ్ కళతో సియోల్‌కే అందం!

**పారిశ్రామికాభివృద్ధిలో భాగంగా రవాణా కోసం ఫ్లైఓవర్**

**ఆపై నది పునరుద్ధరణ.. చెత్త నుంచి విద్యుదుత్పత్తి**

**చంగ్ ఏ చంగ్-మూసీకి ఎన్నో భిన్నత్వాలు**

**హైదరాబాద్‌లో మూసీ 55 కి.మీ. మేర ప్రవాహం**

**చంగ్ ఏ చంగ్ సియోల్‌లో 11 కిలోమీటర్ల మేరే**

**వెడల్పూ 30 మీటర్లు... కొన్నిచోట్ల అంతకన్నా తక్కువే**

**అభివృద్ధిచేయడంతో పర్యాటక ప్రాంతంగా మారిన వైనం**

చంగ్ ఏ చంగ్ నది పునరుజ్జీవం మొత్తంగా సియోల్ నగరానికే కళ తెచ్చింది. ఒకప్పుడు పారిశ్రామిక అభివృద్ధి కోసం నదిపై ఫ్లై ఓవర్‌ను నిర్మించి.. తర్వాత మురుగు, కాలుష్యంతో రూపు కోల్పోయిన నది కోసం ఫ్లై ఓవర్‌ను కూల్చేసి.. నదికి సహజమైన మునుపటి రూపు కల్పించింది. గతంలో చెత్త నుంచి విద్యుదుత్పాదన కోసం

(మిగతా 2వ పేజీలో)

## రేవంత్ చెప్పేవి పచ్చి అబద్ధాలు!

### 60వేల ఉద్యోగాలు ఎవరికిచ్చారు?

### రేవంత్, సంజయ్... రహస్య స్నేహితులు: కేటీఆర్

హైదరాబాద్, అక్టోబరు 21 : ప్రజలను మభ్యపెడుతూ సీఎం రేవంత్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక 60వేల ఉద్యోగాలు ఇచ్చిందంటూ పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. 60వేలు ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఎప్పుడిచ్చారు? పరీక్షలు ఎప్పుడు పెట్టారో చెప్పాలి? అని డిమాండ్ చేశారు. తెలంగాణ భవన్‌లో సోమవారం మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డితో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. తాము ఇచ్చిన నోటిఫికేషన్లకు నియామక పత్రాలు జారీ చేస్తూ... బీఆర్ఎస్ ఒక్క ఉద్యోగం ఇవ్వలేదని సిగ్గు లేకుండా చెబుతున్నారన్నారు. కేసీఆర్ హయాంలో 1.60లక్షలకు పైగా ఉద్యోగాలు ఇచ్చింది వాస్తవం కాదా? వాళ్లకు ప్రభుత్వం జీతాలు ఇస్తున్నది నిజం కాదా? అని ప్రశ్నించారు. జీవో 29 వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ, రిజర్వేషన్లకు

(మిగతా 2వ పేజీలో)





### తప్పుడు ప్రకటనలతో

## సీఎం స్థాయి తగ్గించకు

**బిడ్డ పుట్టక ముందే కుల్ల కుట్టినట్లు రేవంత్ మాటలు**

**పునరుజ్జీవం పేరుతో ప్రజాధనం లూటీ: హరీశ్‌రావు**



## విమానాలకు బెదిరింపు కాల్స్ చేస్తే

## జీవిత ఖైదే..

**వారిని నో ఫ్లై జాబితాలో చేర్చేలా సవరణ**

**కేంద్రమంత్రి రామ్మోహన్ .. వారంలో 100 బెదిరింపు కాల్స్**

న్యూఢిల్లీ, అక్టోబరు 21: ఇటీవల భారత్‌లో పౌర విమానాలకు బాంబు బెదిరింపులు ఎక్కువవుతున్నాయి. ఈ నెల 14 నుంచి వారం రోజుల వ్యవధిలోనే సుమారు 100 బెదిదిరింపు కాల్స్ వచ్చాయి. ఈ నేపథ్యంలో కాల్స్, సోషల్ మీడియాలో ఫేక్ పోస్టుల ద్వారా బెదిరింపులకు పాల్పడేవారికి జీవిత ఖైదు విధించేలా చట్టంలో మార్పులు తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు చెప్పారు. విమానయాన భద్రతే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని, బెదిరింపు కాల్స్ చేసే వారిని నో ఫ్లై జాబితాలో చేర్చేలా నిబంధనలు సవరిస్తామని

(మిగతా 2వ పేజీలో)



## డైట్, కాస్మెటిక్ చార్జీలు 40% పెంపు?

**ఉన్నతాధికారుల కమిటీ సిఫారసు.. డిప్యూటీ సీఎం భట్టికి నివేదిక అందజేత**

**26న క్యాబినెట్ భేటీలో నిర్ణయం?.. 16 ఏళ్ల తర్వాత కాస్మెటిక్ చార్జీల పెంపు**

**రాష్ట్ర వ్యాప్తంగా గురుకులాలు, హాస్టల్ విద్యార్థులకు వర్తింపు**

# మోడీ కేర్ కంపెనీ ద్వారా వినియోగదారులకు అద్భుతమైన అవకాశాలు

**ఖర్చుని ఆదాయంగా మార్చుకునే బిజినెస్**
**సద్వినియోగపర్చుకోండి: మోడీ కేర్ డైరెక్టర్ ఏ. శంకరయ్య**





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : మోడీ కేర్ సంస్థ డైరెక్టర్ ఏ శంకరయ్య వార్త మిర్రర్ ప్రతినిధితో మాట్లాడుతూ మన భారతదేశంలో 2, సమస్యలు ఉన్నాయి అవి 1, ఆర్థిక సమస్య 2, వది అనారోగ్య సమస్య ఈ సమస్యలను పరిష్కారం చేయడానికి సమీర్ మోడీ మోడీ కేర్ ను స్థాపించారు. ఇండియన్ కంపెనీ స్వదేశీ వస్తువులు కల్తీ మరియు కెమికల్స్ లేని నాణ్యత కలిగిన నిత్య అవసర వస్తువులను ప్రతి ఒక్కరికి అందుబాటు ధరలలో అందిస్తూ ఆరోగ్యంతో పాటు ఆదాయం కూడా రావడానికి మరియు నిరుద్యోగులకు మరియు అదనపు ఆదాయం కోసం ఎదురుచూస్తున్న వారికి తమ కలలను నెరవేర్చుకోవడానికి ఉన్నతమైన స్థాయికి చేరుకోవడానికి గొప్ప అవకాశం ఇస్తుంది మా మోడీ కేర్ అని అన్నారు, మోడీ కేర్ ప్రొడక్ట్ కోసం సంప్రదించాల్సిన నెంబర్ 9700188369 డైరెక్టర్ ఏ శంకరయ్య

# యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి భక్తులకు గుడ్‌న్యూస్ త్వరలో పట్టాలెక్కనున్న ఎంఎంటిఎస్

**యాదాద్రి రైల్వే స్టేషన్ సుందరీకరణ పనులు**
**వీలైనంత త్వరగా పూర్తి చేస్తామన్న: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి**





యాదాద్రి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గణేష్ సాగర్ : సికింద్రాబాద్ నుంచి యాదాద్రి కి వెళ్లవలసిన ఎంఎంటిఎస్ మరికొద్ది రోజుల్లో రానుంది ప్రపంచ అత్యధిక కేంద్రంగా రూపుదిద్దుకున్న యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి క్షేత్రం వరకు ఎంఎంటిఎస్ ట్రైన్ సర్వీస్ లను కేంద్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకురానుంది దీంతో యాదాద్రికి ఎంఎంటిఎస్ పై ఆశలు చిగురించాయి ఈ వివరాలేంటో తెలుసుకుందాం.! కేంద్ర ప్రభుత్వం అమృత భారత్ స్టేషన్ పథకంలో భాగంగా స్థానికంగా ఉన్న అన్ని రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తామని వివరించారు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, యాదాద్రి రైల్వే స్టేషన్ సుందరీకరణ దీనికి 24.5 కోట్లతో ఆధునికరణ సంబంధించిన నిర్మాణ పనులు త్వరలోనే పూర్తి చేస్తామని కిషన్ రెడ్డి తెలిపారు హైదరాబాద్ నుంచి యాదాద్రి వరకు ఎంఎంటిఎస్ ద్వారా శ్రీ లక్ష్మీనరసింహస్వామి భక్తులు సులువుగా చేరుకునే సౌకర్యం అందిస్తామని తెలిపారు గత ఆగస్టు 6 2023 నాడు ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశాలతో బిజెపి నాయకులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ చేతుల మీదుగా యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి పాదాల వద్ద ప్రత్యేక పూజలు చేసి, ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి యాదాద్రి రైల్వే స్టేషన్ కు 25 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది తెలంగాణ మరో తిరుమలగా అభివృద్ధి చెందుతున్న యాదాద్రి దివ్య క్షేత్ర పరిసర ప్రాంతాల్లో ఓపెన్ ప్లాట్ లపై ఇన్వెస్ట్ చేసిన ప్రజలకు, దేశ నలుమూలల నుంచి లక్ష్మీనరసింహస్వామి దర్శనానికి వచ్చే భక్తులకు ఇది ఒక గొప్ప శుభవార్త అని తెలుపవచ్చు , కేంద్ర ప్రభుత్వ నిధులతో ఎంఎంటిఎస్ పనులను యాదాద్రి రైల్వే స్టేషన్ సుందరీకరణ పనులు చేస్తే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యాదాద్రి దివ్య క్షేత్రానికి అభివృద్ధికై ఏర్పాటు చేసిన (వై టి డి ఏ )మాస్టర్ ప్లాన్, అమలు చేయాలి. యాదాద్రి ఆలయానికి మాస్టర్ ప్లాన్ లో ఉన్న పాత లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి 60 ఫీట్ల రోడ్డు, బస్వాపురం రిజర్వాయర్ 60 ఫీట్ల రోడ్డు, యాదాద్రి దివ్య క్షేత్రం ఆలయం చుట్టూ 150 ఫీట్ల రోడ్లను, యాదాద్రి రైల్వే స్టేషన్ నుంచి ఆలయానికి 60 ఫీట్ల రోడ్లను, (వై టి డి ఏ) మాస్టర్ ప్లాన్ లో ఉన్న పనులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే నిధులు మంజూరు చేసి పనులు చేపట్టాలని, యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి భక్తులు, యాదాద్రి జిల్లా ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర ప్రజలు బలంగా కోరుకుంటున్నారు

# సహించేది లేదు..



ఎస్పీ, ఆపైస్థాయి ఐపీఎసలకు రూ.12 లక్షలు ఆర్థిక సహాయం అందిస్తామని చెప్పారు. ఇటీవల విధినిర్వహణలో మృతి చెందిన సీనియర్ ఐపీఎస్ రాజీవ్‌రతన్ కుమారుడికి గ్రేడ్-2 ఉద్యోగం, కమాండెంట్ మురళీ కుటుంబ సభ్యులకు డిప్యూటీ ఎమ్మార్వో ఉద్యోగం ఇచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా సీఎం గుర్తు చేశారు.

**సమాజానికి రోల్‌మోడల్‌గా ఉండాలి..**

సమాజానికి పోలీసులు ఆదర్శంగా నిలవాలని సీఎం రేవంత్ సూచించారు. విధినిర్వహణలో సహనం కోల్పోతే కొత్త సమస్యలు వస్తాయన్నారు. 99 శాతం మంది నిబద్ధతతో పనిచేసి ఎక్కడో ఒక శాతం మంది తప్పు చేసినా.. మొత్తం పోలీస్ వ్యవస్థను వేలెత్తి చూపిస్తారని చెప్పారు. అలాంటి పరిస్థితి రానివ్వద్దన్నారు. పోలీసులు ఆత్మగౌరవంతో బతకాలని, ఎదుటివారు చులకనగా మాట్లాడే అవకాశం ఇవ్వొద్దని సూచించారు. పోలీసలకు ఎలాంటి లోటు లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని భరోసా ఇచ్చారు. అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌ను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఉన్నతాధికారులు పోలీస్ సిబ్బందికి మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. ఎస్ఐబీ, గ్రేహౌండ్స్ లాంటి సంస్థలను ఏర్పాటు చేసి.. తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. మొహర్రం, బక్రీద్, క్రిస్మస్, వినాయక చవితి, హనుమాన్ జయంతి వంటి ఉత్సవాల సమయంలో మౌలిక సదుపాయాలు లేకపోయినా పోలీసులు అద్భుతంగా బాధ్యతలు నిర్వహిస్తున్నారని ప్రశంసించారు. ఇటీవల జరిగిన పోలీస్ నియామకాల్లో ఉన్నత విద్యనభ్యసించిన వారు కానిస్టేబుళ్లు, ఎస్సైలుగా చేరారని, గొప్ప లక్ష్యం కోసం యువత పోలీస్ ఉద్యోగంలో చేరుతున్నారని తెలిపారు. పోలీసులు బాధితులతో ఫ్రెండ్లీగా ఉంటూ నేరస్తులతో కఠినంగా వ్యవహరించాలన్నారు.

**పంజాబ్‌లో విపత్కర పరిస్థితులు..**

పంజాబ్‌లో యువత డ్రగ్స్‌కు బానిస అయ్యారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. డ్రగ్స్ విషయంలో ఆ రాష్ట్రం విపత్కర పరిస్థితులు ఎదుర్కొంటోందన్నారు. తెలంగాణలో గత పదేళ్లలో గంజాయి, హెరాయిన్, కొకైన్ వంటి డ్రగ్స్ వినియోగం పెరిగిందని, రాష్ట్రంలో గంజాయి సాగు లేకపోయినా.. పొరుగు రాష్ట్రాల నుంచి తీసుకువస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాల కట్టడికి తెలంగాణ యాంటీ నార్కొటిక్స్ బ్యూరోను ఏర్పాటు చేశామని తెలిపారు. హైదరాబాద్‌లో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ఫిజికల్ పోలీసింగ్‌తోపాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) టెక్నాలజీని ఉపయోగించుకోవాలని పోలీస్ ఉన్నతాధికారులకు సీఎం సూచించారు. నేరగాళ్లు ఇప్పుడు సరికొత్త పద్ధతుల్లో వస్తున్నారని, సైబర్ నేరాల బారిన పడుతున్న వారిలో చదువుకున్నవారే ఎక్కువగా ఉంటున్నారని చెప్పారు. సైబర్ నేరాల కట్టడిలో తెలంగాణ పోలీసుల కృషిని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా అభినందించారని గుర్తు చేశారు. కాగా, గత ఫిబ్రవరిలో కూంబింగ్ ఆపరేషన్‌లో మృతి చెందిన గ్రేహౌండ్స్ కానిస్టేబుల్ ఆది ప్రవీణ్ కుటుంబాన్ని గోషామహల్ స్టేడియంలో సీఎం రేవంత్ పరామర్శించారు. తగినవిధంగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. పోలీస్ అమరుల సంస్మరణ దినోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు వచ్చిన విశ్రాంత ఐపీఎస్ అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. వారు కూర్చున్న వేదిక వద్దకు సీఎం స్వయంగా వెళ్లి మాట్లాడారు. కాగా ఈ సందర్భంగా స్టేడియంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. రక్తదానం చేసిన సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు.

**సీఎంకు పోలీస్ సంఘం కృతజ్ఞతలు..**

పోలీస్ అమరుల కుటుంబాలను ఆదుకునేం దుకు ప్రభుత్వం గతంలో ఇస్తున్న ఆర్థిక సహాయాన్ని భారీగా పెంచడం పట్ల పోలీస్ అధికారుల సంఘం కృతజ్ఞతలు తెలిపింది. సీఎం నిర్ణయం పోలీస్ కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తుందని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వై.గోపిరెడ్డి తెలిపారు.

# సికింద్రాబాద్ ముత్యాలమ్మ తల్లిపై జరిగిన దాడిని ఖండిస్తున్నాం

**మునుగోడు నియోజకవర్గంలో ఐఎన్టీయూసీ అధ్యక్షుడు ఎస్కే బడేసాబ్**



నల్లగొండ జిల్లా ప్రతినిధి, వార్త మిర్రర్ : సికింద్రాబాద్ ముత్యాలమ్మ తల్లి పై జరిగిన దాడిని ఖండిస్తున్నట్లు మునుగోడు నియోజకవర్గ ఐఎన్టీయూసీ అధ్యక్షుడు బడే సాబ్ తెలిపారు. ముత్యాలమ్మ తల్లి దేవాలయంపై దాడి చేసిన వారిపై తక్షణ చర్యలు చేపట్టాలని కోరుకుంటున్నట్టు తెలిపారు . భారతదేశం ఏకత్వంలో భిన్నత్వం భిన్నత్వంలో, ఏకత్వం కలిగిన దేశం అన్నారు. హిందూ ముస్లింలు అన్నదమ్ముల విధంగా మెసులుకుంటున్నామని, ఈ విధమైన చర్యలు చేపట్టిన వారిపై ప్రభుత్వం తక్షణ చర్యలుగా చేపట్టి వారికి ఉరిశిక్షగా విధించాలని కోరుకుంటున్నట్టు బడేసాబ్ తెలిపారు. మన మతాన్ని గౌరవిద్దాం, పరమతాన్ని ప్రేమిద్దామని ఆయన కోరారు.




# ఓపెన్ బాడీ బిల్డింగ్ కాంపిటీషన్ "మిస్టర్ రంగారెడ్డి-2024" గోల్డ్ మెడల్ విన్నర్

**::: బాడీ బిల్డర్ మహ్మద్ ముస్తఫా**

రంగారెడ్డి వార్త మిర్రర్ ప్రతినిధి : హైదరాబాద్ కంటోన్మెంట్ పార్క్ జేబీఎస్ సికింద్రాబాద్ లో "మిస్టర్ రంగారెడ్డి 2024" ఓపెన్ బాడీ బిల్డింగ్ కాంపిటేషన్ లో.60 ,65 కేజీ బాడీ బిల్డింగ్ కాంపిటీషన్ లో పలు ప్రాంతాల నుంచి అనేకమంది బాడీ బిల్డర్స్ పాల్గొన్నారు, ఉత్కంఠంగా జరిగిన బాడీ బిల్డింగ్ కాంపిటీషన్ లో మొదటి బహుమతి, గోల్డ్ మెడల్ విజేతగా ఎల్ బి నగర్ ప్రాంతానికి చెందిన బాడీ బిల్డర్" మహమ్మద్ ముస్తఫా" గెలుపొందారు,మహమ్మద్ ముస్తఫా ని ఓపెన్ బాడీ బిల్డింగ్ కాంపిటీషన్ నిర్వహించిన, నిర్వాహకులు ప్రముఖులు అభినందించారు, అనంతరం "మిస్టర్ రంగారెడ్డి 2024"విజేతగా మహమ్మద్ ముస్తఫా ప్రకటిస్తూ గోల్డ్ మెడల్ అందజేసి విజేతగా ప్రకటించారు, అనంతరం విజేత మహమ్మద్ ముస్తఫా మాట్లాడుతూ నా లక్ష్యం మిస్టర్ ఇండియా టైటిల్ విన్నర్ గెలుపొందడమే లక్ష్యంగా సాధన చేస్తున్నానని తెలిపారు, మిస్టర్ ఇండియా టైటిల్ గెలుపుకై కర్మన్ ఘట్ వన్ ఆల్ జిమ్ అరేనా ఫర్ స్పోర్ట్స్ జిమ్ లో కోచ్ గా పనిచేస్తూ నా లక్ష్యం కోసం సాధన చేస్తున్నానని తెలిపారు, నాకు ఆర్థిక అండగా నిలబడితే బాడీ బిల్డింగ్ లో మిస్టర్ ఇండియా సాధిస్తానని అన్నారు మహమ్మద్ ముస్తఫా

## గ్రూప్-1 వాయిదాకు

# సుప్రీం నిరాకరణ..

అభ్యర్థులను గందరగోళానికి గురిచేస్తుందని వ్యాఖ్యానించింది. కాగా.. పిటిషనర్ తరపున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్.. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పునకు పూర్తి విరుద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం జోవో 29ని తీసుకొచ్చిందని పేర్కొన్నారు. "పద్నాలుగేళ్ల తర్వాత.. తెలంగాణ ఏర్పడిన తర్వాత తొలిసారిగా.. రాష్ట్రంలో గ్రూప్-1 పరీక్ష జరుగుతోంది. అభ్యర్థులు సుదీర్ఘకాలంగా ఈ ఉద్యోగంపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ఈ ప్రక్రియ పూర్తయితే.. ఇప్పట్లో మళ్లీ గ్రూప్-1 భర్తీ జరగదు. అభ్యర్థులు ఈ సువర్ణావకాశాన్ని కోల్పోతే వారికి తీరని నష్టం జరిగినట్టే. కాబట్టి జీవో 29పై స్పష్టత వచ్చే వరకూ పరీక్షలు నిర్వహించొద్దు. వాయిదా వేయాలి" అని ధర్మాసనాన్ని కోరారు. దీనికి సీజేఐ.. "స్వయంప్రతిపత్తి కలిగిన పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను పరీక్షలు వాయిదా వేయాలని ఎలా ఆదేశించగలం?" అని ప్రశ్నించారు. ఇది అసాధారణమైన విషయమని వ్యాఖ్యానించారు. సిబల్ మాత్రం.. ఇది వేలాది మంది జీవితాలకు సంబంధించిన విషయమంటూ పరీక్ష వాయిదాకు పట్టుబట్టారు. ఎస్సీ, ఎస్టీ వర్సెస్ భూపేంద్ర యాదవ్ కేసులోని తీర్పు వివరాలను ధర్మాసనానికి అందించారు. అయినప్పటికీ.. ధర్మాసనం ఆయన వాదనలతో ఏకీభవించలేదు. పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ఎలా ఆపగలమని మరోసారి ప్రశ్నించింది.

**పిటిషన్ తిరస్కరణ..**

తెలంగాణ గ్రూప్-1 పరీక్షకు సంబంధించి హైకోర్టులో విచారణ జరుగుతోందని ప్రభుత్వం తరఫు సీనియర్ అడ్వొకేట్ నిరంజన్ రెడ్డి ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. గత నెల 31న ఈ కేసు హైకోర్టు ముందు విచారణకు వచ్చిందని.. టీజీపీఎస్సీ ఇప్పటికే ఈ కేసులో హైకోర్టు ముందు కౌంటర్ ఫైల్ చేసిందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం తమ వాదలను కౌంటర్ రూపంలో అందజేసేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు. గ్రూప్-1 నియామక ప్రక్రియ పూర్తికి ఎంత సమయం పడుతుందని హైకోర్టు ప్రశ్నించగా.. పరీక్షలు నిర్వహించి, ఫలితాలు ప్రకటించేందుకు మరో మూడు నెలలు పడుతుందని టీజీపీఎస్సీ తెలిపిందని వెల్లడించారు. ఆ సమయంలో సిబల్ కలుగజేసుకుని.. మూడు నెలల సమయం పడుతుంది కాబట్టివెంటనే విచారణ చేపట్టాలని కోరగా, అందుకు ధర్మాసనం నిరాకరించింది. ఇప్పుడు మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడం సరికాదని పునరుద్ఘాటించింది. హైకోర్టులో తదుపరి విచారణ నవంబర్ 20న ఉన్నందున, ఫలితాల కంటే ముందే విచారణను ముగించాలని హైకోర్టును ఆదేశించి.. ఈ పిటిషన్‌ను తిరస్కరిస్తున్నట్టు పేర్కొంది.



## ఎన్ ఎఫ్ సి లో ఘనంగా పోలీస్ స్మృతి దివస్

కా్రపా,వార్త మిర్రర్,అక్టోబర్ 21:ఎన్ఎఫ్సి లోని సిఐఎస్ఎఫ్ యూనిట్ ఆధ్వర్యంలో సోమవారం పోలీసు సంస్మరణ దినోత్సవం నిర్వహించారు.విధి నిర్వహణలో తమ ప్రాణాలను త్యాగం చేసిన పోలీసు బలగాల లోని ధైర్య పురుషులు,మహిళలను సన్మానించడానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం దేశ భద్రత,భద్రతను నిర్ధారించడానికి కొనసాగిస్తున్న సిబ్బంది పట్ల గౌరవం,కృతజ్ఞతా భావంతో గుర్తించబడింది.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ ఎన్ఎఫ్సి లోని సిఐఎస్ఎఫ్ యూనిట్ కమాండెంట్ రాహుల్ సింగ్ గౌతమ్,సీనియర్ అధికారులు,సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సిఐఎస్ఎఫ్) సిబ్బంది పాల్గొన్నారు.పోలీసు, పారామిలటరీ బలగాల అమరవీరులకు సంప్రదాయబద్ధంగా నివాళులర్పిస్తూ కమాండెంట్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.



## శ్రీ బీరప్ప స్వామి కామరాతిదేవి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న....చల్లా నరసింహా రెడ్డి

వార్త మిర్రర్ ( రంగారెడ్డి జిల్లా ప్రతినిధి ) .. అక్టోబర్ 21=బడంగ్ పేట్ కురుమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ బీరప్ప స్వామి కామరాతిదేవి విగ్రహ ప్రతిష్టాపన కళ్యాణ మహొూత్సవ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర టీ యూ ఫ్ ఐ డి సి చైర్మన్ చల్లా నరసింహా రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైన ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహిచారు ఈ కార్యక్రమం లో స్థానిక కార్పొరేటర్లు మనోహర్, జైహింద్, బాలకృష్ణ, సుదర్శన్ రెడ్డి శ్రీను విజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## గీత కార్మికులకు " సేఫ్టీ కిట్స్" లను పంపిణీ చేసిన సబితా ఇంద్రారెడ్డి .

వార్త మిర్రర్ ( రంగారెడ్డి జిల్లా ప్రతినిధి ) .. అక్టోబర్ 21= మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచ్ పథకం ద్వారా మంజూరైన " సేఫ్టీ కిట్స్ 'లను లబ్ధిదారులకు మహేశ్వరం నియోజకవర్గం జిల్లెలగూడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మాజీ మంత్రి వర్యులు మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డి గీత కార్మికులకు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతి నిధులు, సంబంధిత అధికారులు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,గౌడ సంఘం సోదరులు తదితరులు పాల్గొన్నారు.



## మళ్లీ శివాలయానికి పునర్ వైభవం
## బహ్మణోత్తములచే రుద్ర హెూమం మహా అన్న ప్రసాధ వితరణ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 21

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో గత కొన్నినెలల క్రితం ఆలయ పూజారి నిర్వాహకులు శివలింగం శివైక్యం కావడంతో ఆలయం కళ తప్పి వెలవెల పోయింది. భక్తుల రాక తగ్గడంతో పూజారి లేకపోవడంతో ఆవేదనకు లోనయిన శివ భక్తులు ఆలయ పునరు వైభవానికి నడుం బిగించారు. పేర్లు ప్రతిష్ఠల కోసం పాకులాడకుండ మన శివాలయం పేరా వాట్స్ అప్ సామజిక మధ్యమ సమూహంగా ఏర్పాడి ఆలయం యాజమాన్యంతో మాట్లాడి ఆలయానికి భక్త జన సహకారంతో కలర్ లు, నీటి ట్యాంక్, ఆంజనేయ ఆలయం చుట్టూ రైలింగ్ కంచె ఏర్పాటు చేయడం తో పాటు ఆలయ పూజారిని కూడ ఏర్పాటు చేశారు. ఆలయం లో రోజు పూజలు జరుగుతున్నాయి. బ్రాహ్మణోత్తములచే మాహా రుద్రా హెూమం నిర్వహించారు. శివాలయ సంప్రోక్షణ చేసిన అనంతరం స్వచ్ఛందంగా బ్రాహ్మణ పండితులు పూజాలు నిర్వహించగా వేలాదిగా తరలి వచ్చిన భక్తులు స్వామి వారిని దర్శించుకుని పూజాది కార్యక్రమాలలో పాలుపంచుకున్నారు. అనంతరం మహాన్నదానంలో అన్నప్రసాదాలు స్వీకరించారు. చాలా రోజుల తర్వాత శివాలయం లో ఆధ్యాత్మిక పండుగా వాతావరణం కనిపించింది. ఇంత పెద్ద కార్యక్రమం నిర్వహించిన ఎక్కడ పేర్లు పెద్దరికం కోసం ప్రాకులాడకుండ కేవలం శివభక్తులనే వ్యవహరించి నిర్వహకులను, గ్రూప్ సభ్యుల పరిణితి చెందిన, తీరును అనేక మంది ప్రశంసించారు. ఆలయ అభివృద్ధి కోసం నెలవారీ నిధిని కూడ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

# భువనగిరి వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ నియామకం

### భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా కలకుంట్ల రేఖ బాబురావు

యాదాద్రి భువనగిరి,అక్టోబర్ 21 (వార్త మిర్రర్ )

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నామినేట్ పదవులు భర్తీకి శ్రీకారం చుట్టిన అనంతరం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తన నియోజకవర్గంలో నామినేటెడ్ పోస్టుల భర్తీకి శ్రీకారం ఇచ్చారు. ఇందులో భాగంగా నియోజకవర్గ స్థాయిలలో వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గాలను ప్రభుత్వం నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేస్తున్న సందర్భంగా భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఎస్సీ మహిళ గా రిజర్వ్ కావడంతో రాజకీయ విశ్లేషకుల అంచనాలను తలకిందులు చేస్తూ భువనగిరి మండలం బల్లెపల్లి రామాయణం చెందిన కల్వకుంట్ల రేఖ బాబురావును చైర్మన్గా, వైస్ చైర్మన్ గా రాజేష్ పేర్లను ప్రతిపాదించడమే గాక మరో 12 మంది సభ్యులుగా ప్రతిపాదిస్తూ పంపిన ప్రతి పాదనలను ప్రభుత్వాంగీకరిస్తూ నెంబర్. 770 తేది. 10- 10-2024 ద్వారా ఉత్తర్వులు జారీ చేసింది. భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులుగా కొలిచేలిమి శ్యం, తాడూరి నరసింహ, బానోతు దేవి సింగ్, మడ్డి అంజిరెడ్డి, రేణిగుంట లాలయ, చిన్నం శ్రీనివాస్, పిట్టల రంజిత్, కుక్క దానయ్య, ధీరవత్ శీను, దేశెట్టి చంద్రశేఖర్, పొద్దటూరి ప్రశాంత్, రంగా కిష్టయ్యలను పాలకవర్గం సభ్యులుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అంతేగాక యాదాద్రి భువనగిరి జిల్లా మార్కెట్ కమిటీ అధికారి తో పాటు అసిస్టెంట్ డైరెక్టర్ వ్యవసాయ శాఖ అధికారితో పాటు భువనగిరి మున్సిపల్ చైర్మన్ ను ఏసయ్య మార్కెట్ కమిటీ సభ్యులుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పదవి కోసం భువనగిరి పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కూడా పోటీపడ్డ విషయం తెలిసిందే. అయినప్పటికీ భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకే భువనగిరి



మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ అభ్యర్థులతో పాటు 12 మంది సభ్యుల పేర్లను ప్రతిపాదిస్తూ ప్రభుత్వానికి పంపి ఉత్తర్వులు పొందటం జరిగింది.

# జర్నలిస్టులపై దాడులు,అక్రమ కేసులను అరికట్టాలి

### జర్నలిస్టు యూసుఫ్ పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి
### ఏడీజీపీకి టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర నేతల డిమాండ్

కా్రపా,వార్త మిర్రర్,అక్టోబర్ 21:రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను, అక్రమ కేసుల బనాయింపును వెంటనే అరికట్టాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర నాయకులు రాష్ట్ర అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్(ఏడీజీపీ) మహేష్ భగవత్ ను కోరారు.ఈ మేరకు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య,ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య,ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం,పిల్లి రాంచందర్,బండి విజయ్ కుమార్, రఘు,కార్యదర్శులు రాజశేఖర్, నవీన్,ఎస్ కే సలీమా, బిక్షపతి, నేషనల్ కౌన్సిల్ మెంబర్ రమాదేవి తదితరులు హైదరాబాదులో ఏడీజీపీని కలిసి వినతి పత్రం సమర్పించారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో తమ యూనియన్ నేషనల్ కౌన్సిల్ మెంబర్, జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ సభ్యుడైన జర్నలిస్టు మహ్మద్ యూసుఫ్ పై చందుర్తి పోలీసులు అక్రమ కేసులు బనాయించి అరెస్ట్ చేశారని ఆరోపించారు.అతనికి సంబంధం లేని ఒక కేసులో ఇరికించారని ఆరోపించారు.దీనిపై విచారణ జరిపించి అక్రమ కేసు బనాయించిన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని,జర్నలిస్టు యూసుఫ్ పై పెట్టిన కేసును ఎత్తివేయాలని వారు డిమాండ్ చేశారు.అదే విధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందులలో మొన్న రాత్రి జర్నలిస్టు సుదర్శన్ పై దుండగులు దాడి చేసి విచక్షణా రహితంగా



కొట్టారని,సుదర్శన్ పై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని కోరారు. రాష్ట్రంలో చాలా చోట్ల జర్నలిస్టులపై దాడులు పెరిగిపోతున్నాయని,మరోవైపు కొందరు పోలీసు అధికారులు కక్ష్యపూరితంగా అక్రమ కేసులు పెడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని, జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని వారు ఏడీజీపీని కోరారు.



## నూతనంగా నిర్మిస్తున్న డివైడర్ పనులను పరిశీలించిన కార్పొరేటర్..బానోతు సుజాత నాయక్

వార్త మిర్రర్ ( రంగారెడ్డి జిల్లా ప్రతినిధి ) .. అక్టోబర్ 21= క్రీడా కారులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 370 కోట్లను కేటాయించిందని హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ తెలిపారు. టీకేఆర్ కమాన్ నుండి సాగర్ రింగ్ రోడ్ వరకు అక్కడి నుండి బి.యన్.రెడ్డి వరకు నూతనంగా నిర్మిస్తున్న డివైడర్ పనులను ఏఈ మల్లికార్జున్ గౌడ్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ మాట్లాడుతూ డివైడర్ మధ్యలో వదిలివేయకుండా సిగ్నల్ దగ్గరనే వాహనాలు యూటర్న్ తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రమాదాలను నివారించుటకు నూతనంగా డివైడర్లను నిర్మిస్తున్నట్లు తెలిపారు. దాంతోపాటు డివైడర్లపై క్రీడా క్రీడల చిత్రాలను ఆర్టిస్టులు వేస్తున్నట్లు తెలిపారు. వాటిని పరిశీలించినట్లు తెలిపారు. కాలనీల వాసులు వాహనదారులు అధికారులు ప్రజాప్రతితుల సూచనలను పాటిస్తూ డివైడర్ మధ్యలో వెళ్లకుండా సిగ్నల్ వద్ద నుండి వెళ్లాలని కోరారు. కాలనీవాసుల ఫిర్యాదు మేరకు డివైడర్ను పరిశీలించినట్లు తెలిపారు. ఎవరు ఎన్ని ఒత్తిళ్లు తెచ్చినా డివైడర్ల మధ్యలో వదులు వేయొద్దు అని కాంట్రాక్టర్ను ఆదేశించినట్లు తెలిపారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి వివిధ కాలనీని వాసులు పాల్గొన్నారు.



## పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు


వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 21

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో సుమారు 390 పశువులకు, సింగరావుపేట గ్రామంలో 170 పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు అదనపు పశు వైద్య శస్త్ర చికిత్సకులు డాక్టర్ నరేష్ రెడ్డి తెలిపారు. ఈ వ్యాధి ప్రధానంగా వ్యాధి గ్రస్త జీవాల నుండి ఆరోగ్యమైన జీవాలకు సోకుతుంది. ఈ వ్యాధికి కారణమైన వైరస్ వ్యాధిగ్రస్త జీవాల లాలాజలంలో, విసర్జితాలలో ఉంటుంది. పశువులను రవాణా చేసే సమయంలో కూడా ఈ వ్యాధి వ్యాపిస్తుంది. ఈ వ్యాధి సోకిన పశువులలో జ్వరం 103 నుండి 105 %ఖీ% వరకు ఉంటుంది. నోటిలో మరియు కాలి గిట్టలలో పుండ్లు ఏర్పడుతాయి. వ్యాధి సోకినపుడు చుడి పశువులు ఈడ్చుకు పోయే అవకాశం కూడా ఉంటుంది. పాల దిగుబడి గణనీయంగా తగ్గి రైతుకు ఆర్థికంగా నష్టం కలుగుతుంది. అశ్రద్ధ చేసినపుడు వ్యాధి ముదిరి పశువు చనిపోయే ప్రమాదం కూడా ఉంది. వ్యాధి గ్రస్త పశువులను వేరు చేసి యాంటీబయాటిక్, అంటి ఇన్ఫ్లమేటరీ, బలపు మందులను పశు వైద్యుని చేత తగిన చికిత్స చేయించాలి. మూడు నెలలు పైబడిన అన్ని పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని డాక్టర్ నరేష్ రెడ్డి రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లైవ్ స్టాక్ అసిస్టెంట్లు ఎలిగేటి రవీందర్, వెటరినరీ అసిస్టెంట్ కట్కం రమేష్, కార్యాలయ సహాయకులు షేక్ అహ్మద్, తలారి బక్కయ్య, అనిల్ , పోచయ్య , రైతులు వెంకట సుబ్బారావు, వెంకటేశం, మందుల రాజాం, మందాటి కొమురయ్య, రాజేష్, రవి , కృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## సంక్షేమం అభివృద్ధి కాంగ్రెస్ లక్ష్యం:పరమేశ్వర్ రెడ్డి

కా్రపా,వార్త మిర్రర్,అక్టోబర్ 21:ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా ప్రజలకు చేరేలా చేయడమే ఇందిరమ్మ కమిటీల లక్ష్యం అని రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో సంక్షేమం,అభివృద్ధినే లక్ష్యంగా ప్రజా పాలన సాగుతుందని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో అభివృద్ధి,సంక్షేమ ఫలాలు అర్హులకు అందుతున్నాయని తెలిపారు. ఇవి రెండూ కూడా మరింత పారదర్శకంగా ప్రజలకు చేరవేసేందుకే రాష్ట్రంలో సరి కొత్తగా ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్టుగా చెప్పారు.ఉప్పల్ నియోజకవర్గంలోని మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ లో డివిజన్ అధ్యక్షులు పోలేపక అంజయ్య ఆధ్వర్యంలో ఇందిరమ్మ కమిటీల ఏర్పాటు కోసం సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పరమేశ్వర్ రెడ్డి ,ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు.అభివృద్ధి, సంక్షేమం పథకాల అమలులో ఇంది రమ్మ కమిటీలు కీలక పాత్రను పోషించాలని పరమేశ్వర్ రెడ్డి సూచించారు.ప్రభుత్వ ఆలోచనలకు లక్ష్యాలకు అనుగుణంగా ఈ కమిటీలు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో పోలేపాక అంజయ్య,సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్,రాయని ఉదయ్ కిరణ్ అనిల్ గుప్తా,నల్లగొండ సమ్మయ్య,శ్రీనివాస్, నరేందర్,మల్లికార్జున్,మల్లేష్,జానీ,కిషోర్ రాజేష్, జోసఫ్, కాంతారావు, జెమినీ, రమేష, రాజయ్య, శ్రీకాంత్, వేణు,సుధాకర్,అఖిల్ జెమిని, వెంకట్, సుదర్శన్, శ్రీను,ెంహముద్దిన్, మహిళా నాయకులు నిర్మల, యాదక్క,ఎల్లక్క,శిరీష, జ్యోతి, సరళ, స్వప్న, రజిత, స్వర్ణ, రేణుక పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సహకారంతో ఎండి హుస్సేన్ కు ఎల్ఓసి అందిస్తున్న...మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్

కల్వకుర్తి.కడ్తాల్ వార్త మిర్రర్ ప్రతినిధి:-కడ్తాల్ మండలంలోని చరికొండ గ్రామ పంచాయతీకి చెందిన మహమ్మద్ హుస్సేన్ అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. ఈ క్రమంలో ఆర్థిక భారం ఎక్కువైనందున మాజీ జడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ చొరవతో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి నీ ఆశ్రయించారు. దీంతో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సహకారంతో హుస్సేన్ కుటుంబానికి ఎల్ఓసి క్రింద 2 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయి. దీంతో నిమ్స్ హాస్పిటల్ లో మాజీ సర్పంచ్ లాలికోట భారతమ్మ నరసింహ గౌడ్ తో కలిసి హుస్సేన్ కుటుంబానికి రెండు లక్షల రూపాయల ఎల్ఓసి ప్రొసిడింగ్ ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## బడంగ్పేట్ లో శ్రీ బీరప్ప స్వామి కళ్యాణ మహెూత్సవంలో పాల్గొన్న.... సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్ ( రంగారెడ్డి జిల్లా ప్రతినిధి ) .. అక్టోబర్ 21= మహేశ్వరం నియోజకవర్గం లోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బడంగ్పేట్ లో నూతనంగా నిర్మించిన శ్రీ బీరప్ప స్వామి విగ్రహ ప్రతిష్టాపన మరియు కళ్యాణ మహెూత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఈ సందర్బంగా మాట్లాడుతూ ప్రజలందరికీ బీరప్ప స్వామి ఆలయం మరియు విగ్రహ ప్రతిష్టాపన కళ్యాణ మహెూత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు నాయకులు మహిళా నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు ఉన్న రియల్ ఎస్టేట్ వెంచర్ లో ప్లాట్లు- ఇండ్లు కొనడానికి భయపడాల్సిన అవసరం లేదు

### శ్రీ వెంకటేశ్వర రియల్ ఎస్టేట్ అధినేత బండారు సుధాకర్ రెడ్డి

హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి



హైదరాబాద్ లో అనుమతులు ఉన్న రియల్ ఎస్టేట్ వెంచర్ లో ప్లాట్లు కొనడానికి అనుమతులు ఉన్న ఇండ్లు కొనడానికి భయపడాల్సిన అవసరం లేదు అన్నారు అనుమతులు ఉన్న వెంచర్ల జోలికి రాముఅని హైడ్రా కమిషనర్ ప్రకటించింది అని తెలిపారు అనుమతులు ఉన్న ప్లాట్లు కాని ఎఫ్టిఎల్ బఫర్ జోన్ లో ఉన్న నివాసముండే ఇండ్లను కూల్చబమని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటనతో హైడ్రా కమిషనర్ స్పందించారని తెలిపారు అనుమతులు ఉన్న ఇండ్లు కానీ ప్లాట్లు కాని వాటి జోలికి హైడ్రా రాదని భయపడాల్సిన అవసరం లేదని ప్రభుత్వం ప్రకటించిందని అన్నారు రియల్ ఎస్టేట్ వ్యాపారులకు ఊరట కల్పించే విషయాన్ని తెలిపారు అనుమతులు ఉన్న నివాస ప్రాంతాల వారి దగ్గరికి బుల్డోజర్లు రావని తేల్చి చెప్పారు స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి హైడ్రా కమిషనర్ తెలపడంతో ప్రజల్లో ధైర్యం వచ్చిందని తెలిపారు పుకార్లను నమ్మి భయపడాల్సిన పనిలేదని తెలిపారు శ్రీ వెంకటేశ్వర రియల్ ఎస్టేట్ అధినేత బండారు సుధాకర్ రెడ్డి

## సిపిఎం నల్లగొండ పట్టణ కార్యదర్శిగా దండెంపల్లి సత్తయ్య

### నల్లగొండ పట్టణ మహాసభలో పలు సమస్యలపై తీర్మానాలు



నల్గొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి....సిపిఎం నల్గొండ పట్టణ కార్యదర్శిగా 11 వ వార్డు కతాల గూడెం కు చెందిన దండెంపల్లి సత్తయ్య ఎన్నికయ్యారు. ఆదివారం దొడ్డి కొమురయ్య భవన్ లో జరిగిన సీపీఎం 8వ మహాసభలో నూతన కార్యదర్శి గా ఎన్నికైనారు. ఈ మహాసభ లో పట్టణ సమస్యలపై పలు తీర్మానాలు చేసి ప్రజా పోరాటాలకు ప్రణాళికల రూపొందించారు. ఈ సందర్భంగా నూతనంగా నల్లగొండ పట్టణ కార్యదర్శిగా ఎన్నికైన దండెంపల్లి సత్తయ్య మాట్లాడుతూ నల్లగొండ పట్టణంలో ఇండ్లు లేని పేదలు వేలాదిమంది ఉన్నారని ప్రభుత్వం భూమి కొనుగోలు చేసి 120 గజాలు స్థలం ఇచ్చి కేంద్రం ఐదు లక్షలు, రాష్ట్రమ్ 5 లక్షలు మొత్తం పది లక్షలు రూపాయలు ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహకారం అందించాలని డిమాండ్ చేశారు. 1994 లో సిపిఎం ఎమ్మెల్యే నంద్యాల నరసింహారెడ్డి ఉన్న కాలంలో పేదలకు అనేక కాలనీలు నిర్మించారని గుర్తు చేశారు .ఆ తర్వాత ఇండ్లు కానీ, ఇంటి స్థలం కానీ ఇవ్వడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆరోపించారు. తక్షణమే పట్టణంలో నిర్మించిన 552 ఇండ్లకు మౌలిక సదుపాయాలు కల్పించి లాటరీ ద్వారా ఎంపిక చేసిన లబ్ధిదారులకు అందజేయాలని సత్తయ్య డిమాండ్ చేశారు. నలగొండ పట్టణం నడిమధ్య నుండి వెళుతున్న 565 జాతీయ రహదారి నిర్మాణం ఆప్షన్ త్రి రద్దుచేసి ఒకటి లేదా రెండు ఆప్షన్స్ ప్రకారం నిర్మాణం చేసి పట్టణ విస్తరణ మరియు అభివృద్ధికి బాటలు వేయాలని కోరారు. జిల్లా కేంద్రం లో ఉన్న పానగల్లును లతీఫ్ సాబ్ గుట్టను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి తగిన నిధులు కేటాయించాలని కోరారు. పట్టణంలో అసంఘటిత కార్మికుల కు పనుల కోసం అడ్డాలు ఏర్పాటుచేసి, మౌలిక సదుపాయాలు కల్పించాలని, పట్టణంలోని నిరుద్యోగ యువత కు ఉపాధి అవకాశాల కోసం ఐటీ టవర్ కు అధిక కంపెనీలు వచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విలీన పంచాయితీలలో అభివృద్ధికి నోచుకోలేదని ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని, ఉపాధి హామీ పథకాన్ని పట్టణాలకు విస్తరింపచేసి పేదలకు పని కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రభుత్వ విద్య వైద్యం పేదలకు అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వ పాఠశాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు మౌలిక సదుపాయాలు కల్పించి అవసరమైన సిబ్బందిని నియమించాలని కోరారు. పట్టణంలో ఆగిపోయిన రోడ్డు విస్తరణ పనులను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోసం మహాసభలో తీర్మానాలు చేశామని ఉద్యమాలకు తగిన ప్రణాళికల రూపొందించుకున్నామని తెలిపారు.పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య తో పాటు మరో 19 మంది పట్టణ కమిటీ సభ్యులు ఎండి సలీం, తుమ్మల పద్మ, కుంభం కృష్ణారెడ్డి, అద్దంకి నరసింహ, మైల యాదయ్య, దండెంపల్లి సరోజ, గాదె నరసింహ , పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి, పాక లింగయ్య, ఊట్కూర్ మధుసూదన్ రెడ్డి, భూతం అరుణకుమారి, మారగోని నగేష్ ,ఆకిటి లింగమ్మ, గుండాల నరేష్ ,గంజి నాగరాజు ,సలివోజు సైదాచారి, కోట్ల అశోక్ రెడ్డి, మహమ్మద్ ఇక్బాల్ సాజిద్, కందుల అశోక్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



## శంకర్పల్లి నుండి శబరిమలకు పాదయాత్రగా బయలుదేరిన స్వాములు

శంకర్పల్లి: అక్టోబర్ 21: (వార్త మిర్రర్): శంకర్పల్లి నుండి శబరిమల వరకు పాదయాత్రను సోమవారం పట్టణానికి చెందిన అయ్యప్ప స్వాములు ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు వేద మంత్రోత్సవాల నిర్వహించి స్వాములకు ఇరుముడి కట్టారు. ప్రశాంత్ గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప దీక్ష పరులు శబరిమల మహాపాదయాత్రకు బయలు దేరారు. అయ్యప్ప స్వామి ఆలయంలో స్థానిక బిజెపి సీనియర్ నాయకుడు గోవింద్ రెడ్డి అయ్యప్ప స్వాములను కలసి క్షేమంగా వెళ్లిరావాలని కోరారు. పాదయాత్రకు బయలు దేరిన వారిలో సాయి కిరణ్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ప్రేమ్ గౌడ్, సోనుసింగ్, యశ్వంత్, ప్రవీణ్, వంశీ ఉన్నారు.

# డిసెంబర్ 3, 4 మిర్యాలగూడలో సీపీఎం జిల్లా మహాసభలు

### ఇంటింటికి సీపీఎంతో విస్తృత ప్రచారం

### ప్రభుత్వల విధానాలపై ప్రజా ఉద్యమాలు చేయాలి

### మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి



మిర్యాలగూడ అక్టోబర్ 21:- (వార్త మిర్రర్) డిసెంబర్ 3, 4న మిర్యాలగూడలో సీపీఎం జిల్లా 21వ మహాసభలు నిర్వహిస్తున్నట్లు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజి జూలకంటి రంగారెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక బృందావన్ గార్డెన్ లో సిపిఎం జిల్లా మహాసభల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమాలకు నిలయంగా మారిన జిల్లాలో ఎర్రజెండాకు పేద ప్రజలు ఎప్పుడు అండగా ఉంటారని తెలిపారు. నోట్ల రాజకీయాలు వచ్చిన ప్రస్తుత తరుణంలో మిర్యాలగూడలో జిల్లా మహాసభలు నిర్వహించడం ఎంతో ప్రాధాన్యత సంతరించుకుందన్నారు. సమస్యల కోసం చేసిన ప్రజా ఉద్యమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజల్లో చైతన్యం తీసుకొస్తామన్నారు. ప్రజా ఉద్యమాలతోనే పార్టీ బలోపేతం అవుతుందని కార్యకర్తలు దానికోసం కృషి చేయాలని కోరారు. ఇంటింటి సిపిఎం ద్వారా జిల్లా మహాసభల ప్రాధాన్యతను ప్రజలకు వివరించి రాజకీయంగా చైతన్య పరచాలని కోరారు. డిసెంబర్ 2న జిల్లా మహాసభల సందర్భంగా పదివేల మందితో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. మహాసభలు విజయవంతం కోసం కార్యకర్తలు సైనికులుగా పనిచేయాలన్నారు. మోడీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ ప్రజలపై భారాలు మోపుతుందని విమర్శించారు. దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పన్నంగా అప్పజెప్తున్నారని ధ్వజమెత్తారు. మోడీ ప్రభుత్వంపై దేశవ్యాప్తంగా వ్యతిరేకత మొదలైందని విమర్శించారు. ప్రజా సమస్యలు గాలికి వదిలేసి మత రాజకీయాలు చేస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేసి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. దానికోసం ప్రజా ఉద్యమాలతో ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పుకొట్టేందుకు ఉద్యమాలు చేయాలన్నారు. జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జడ్పీ మాజీ చైర్మన్ , సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, లక్ష్మీనారాయణ, కందల ప్రమీల, బండ శ్రీశైలం, సయ్యద్ హాషం, కూన్రెడ్డి నాగిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు,నూకల జగదీష్ చంద్ర, రవి నాయక్, బావండ్ల పాండు, రాగిరెడ్డి మంగారెడ్డి, వినోద్ నాయక్, ఆయూబ్, చౌగాని సీతారాములు, ఎండి అంజద్, తిరుపతి రామ్మూర్తి, ఎండి.సలీం, సత్తయ్య, అవుతా సైదులు, జిల్లా కమిటీ సభ్యులు, మండల కార్యదర్శులు, ప్రజాసంఘాల బాద్యులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ ప్రధాన రోడ్ లో 10 గుంటల భూ వివాదం

### రాజకీయ వివాదాల వల్ల బయటపడ్డ 65 సంవత్సరాల భూ బాగోతం



మిర్యాలగూడ అక్టోబర్ 21:-( వార్త మిర్రర్) నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణం ప్రముఖుల మధ్య భూ వివాదం చిలికి చిలికి గాలి వానలా మారి 65 సంవత్సరాల క్రితం జరిగిన భూ కుంభకోణం బయట పడింది. మిర్యాలగూడ పట్టణం సాగర్ ప్రధాన రోడ్డుపై సర్వే నంబర్ 992లోని సుమారు 10 గుంటల భూవివాదం పరాకాష్టకు చేరుకోవడంతో అధికార పార్టీలో చేరిన పదవిలో ఉన్న ప్రముఖుడు, మరో ఇద్దరి మధ్య అమ్మకాల విషయంలో వివాదం చెలరేగింది. 35 శాతం భూమిలో ఉన్న వాటా అమ్ముతా రూ.15కోట్లు ఇవ్వాలని, ఇద్దరి చేతిలో ఉన్న 60 శాతం భూమి అమ్మితే రూ.9కోట్లు ఇవ్వాలని పేచీ పెట్టడంతో విసిగి పోయిన ఇద్దరు ప్రముఖుడి కంటే ఇంకా పవర్ ఫుల్ ప్రముఖుడిని ఆశ్రయించడం జరిగింది. దీంతో అంతు చూడాలని పహాని తీయడంతో ప్రముఖులు కొనుగోలు చేసిన భూమి పహానిలో 992 సర్వే నంబర్ లోని 8.38 ఎకరాలు ఆబాది అంటే గ్రామ కంఠంలోనిదని తేలింది. దీంతో మున్సిపల్ అధికారులు ఈ నెల 19న ఆ భూమి కొనుగోలు చేసిన వ్యక్తులకు నోటీసులు అందజేశారు. నోటీసు అందిన వారం రోజులలో సమాధానం ఇవ్వాలని, లేకుంటే స్వాధీనం చేసుకుంటామని మున్సిపల్ అధికారులు పేర్కొన్నారు. ఇంత జరగడానికి అధికార పార్టీ నేత హస్తం ఉందని, ఇందుకు రాజకీయ విభేదాలు కూడా కారణమని తెలుస్తుంది. చట్ట సభలో ఉన్న ప్రతినిధిని బాధితులు ఆశ్రయించడం జరిగిందని తెలిసింది. దీంతో మున్సిపల్ అధికారులు రంగంలో దిగినట్టు తెలిసింది. మొత్తం మీద 65 సంవత్సరాల క నుండి ఆ భూమి రాజకీయ నాయకుల ఆధీనంలో ఉంచుకుంటూ ఆ స్థలంలో గతంలో ఉన్న మునిసిపాలిటీ చైర్మన్ నివాసం ఏర్పాటు చేసుకుని, ఆయన షాపులు నిర్మించి అద్దెలకు ఇచ్చారు. ఆయన మరణించిన అనంతరం ఆ స్థలాన్ని అమ్మేశారు. రెండు చేతులు మారాయి. నేడు వివాదానికి దారి తీసింది.

# రైతులకు సంపూర్ణంగా రైతు రుణమాఫీ చేసి రైతు భరోసా ఇవ్వాలి

### సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కొంత మాధవరెడ్డి డిమాండ్



వార్త మిర్రర్ ( రంగారెడ్డి జిల్లా ప్రతినిధి ) .. అక్టోబర్ 21= బాలాపూర్ మండలం లెనిన్ నగర్ లో సిపిఐ పార్టీ బాలాపూర్ మండల కార్యదర్శి ముకుందం గారి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో రైతు సంఘం మండల నిర్మాణ కౌన్సిల్ సమావేశం పిచ్చిరాజు అధ్యక్షతన లెనిన్ నగర్ లో నిర్వహించారు... ఈ కార్యక్రమానికి సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ఆందోజు రవీంద్ర చారి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కొంత మాధవరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల వాగ్దానంలో భాగంగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పిన ప్రభుత్వం 11 నెలలు గడుస్తున్నప్పటికి ఇంతవరకు సంపూర్ణంగా రుణమాఫీ చేయలేదని అన్నారు.. ఎలాంటి షరతులు లేకుండా ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయాలని రైతు భరోసా ఎకరాకు 7500 పంటకు వేస్తామన్న హామీని అమలు చేయాలని రైతులకు ఇచ్చినటువంటి హామీలకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉండాలని పేర్కొన్నారు... రైతుల సమస్యలపై నిరంతరం రైతు సంఘం ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తూ రైతు సంక్షేమమే ధ్యేయంగా కృషి చేస్తుందని కేంద్ర ప్రభుత్వం రైతుల పోరాటానికి నిర్దాక్షిణ్యంగా అణచివేయడమే కాకుండా వందలాదిమంది రైతుల ప్రాణాలు పోరాటాలలో కోల్పోయారని అయినా వెనకకి తగ్గకుండా రైతాంగం పోరాటం నిర్వహించి హక్కుల సాధన కోసం నిలబడ్డారని ఆ స్ఫూర్తితో సమస్యలపై పోరాటానికి రైతాంగం సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు..అనంతరం నూతన బాలాపూర్ మండల కౌన్సిల్ ని ఎన్నుకున్నారు.. రైతు సంఘం బాలాపూర్ మండల అధ్యక్షులుగా పిచ్చి రాజు మండల కార్యదర్శిగా జాజాల అంజయ్య ఉపాధ్యక్షులుగా రామస్వామి సహాయ కార్యదర్శిగా బాబయ్య కార్యవర్గ సభ్యులుగా సి హెచ్ శ్రీను, విజయ్ కుమార్, కౌన్సిల్ సభ్యులుగా రజియా బేగం లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులు జర్పుల శివనాయక్, మహిళా సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి బండ యాదమ్మ యాదవ్, గిరిజన సమాఖ్య జిల్లా కోశాధికారి రమావత్ చత్రు నాయక్, చల్లా నారాయణరెడ్డి, బాలయ్య, నారాయణ, రేష్మ బేగం, దివ్య, కల్పన, శోభ, ఖలీల్ వీరితోపాటు 30 మంది పాల్గొన్నారు.



## శెరిగూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

సంస్థాన్ నారాయణపూర్ సెప్టెంబర్ 21:( వార్త మిర్రర్ )యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురంమునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధులనుండి చెక్కులను పంపిణీ చేశారు కొండపర్తి శ్రీ రాములు29000/ పొట్ట శివ కుమార్ గౌడ్22500/ కడతల నరసింహ9500/. ఐ ఎన్ టి యు సి జిల్లా ఉపాధ్యక్షులు ప్రజ్ఞ నాయక్ చేతుల మీదుగా, పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కరంటోత్ రాజేందర్ రాఠోడ్ మాజీ సర్పంచ్ సరిపల్లి శైలజసత్యనారాయణ.పేరుల్ల క్రాంతి.ఈద శంకరయ్య. సిరిపంగి బాలకృష్ణ.పేరుమల్ల మహేష్.కడ్తలా శంకరయ్య. బురుగు అంజయ్య.కడ్తలా కిషోర్.తదితరులు పాల్గొన్నారు.

## తపస్ మండల శాఖ అధ్యక్షులు గా కొండూరి రజినీ కాంత్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి 21



తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జగిత్యాల జిల్లా రాయికల్ మండల శాఖ అధ్యక్షులు గా మైతాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆంగ్ల భాషోపాధ్యాయులు కొండూరి రజినీకాంత్, ప్రధాన కార్యదర్శి గా మూట పెల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాచర్ల శ్రీనివాస్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని తపస్ జిల్లా అధ్యక్షులు బోనగిరి దేవయ్య, ప్రధాన కార్యదర్శి బి.ప్రసాద్ రావు, అసోసియేట్ అధ్యక్షులు చెరుకు మహేశ్వరశర్మ లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యోగుల డిఏ, పిఆర్ సి పెండింగ్ బిల్లుల సమస్యల సాధనకై ఉపాధ్యాయులు మంగళవారం నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరు కావాలని సూచించారు.



## ఉత్తమ ఉపాధ్యాయురాలుగా శిశు మందిర్ మాతాజీ భాగ్యమ్మ

కల్వకుర్తి అక్టోబర్ 21 వార్త మిర్రర్ ప్రతినిధి:-లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎన్నిక శ్రీ సరస్వతి శిశు మందిర్ మాతాజీ భాగ్యమ్మ ఎన్నిక కావడం జరిగింది. తను గత 24 సంవత్సరాలుగా విద్యార్థులకు విద్యనందిస్తుంది. పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న సందర్భంలో ఆమెను లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ ఆధ్వర్యంలో భాగ్యమ్మ ను ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎన్నుకొని సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా పి.భాగ్యమ్మ మాట్లాడుతూ ఈ ప్రశంసను అందుకోవడం చాలా ఆనందంగా ఉందని విద్యార్థులు చదువులతో పాటు వృత్తి విద్యా నైపుణ్యాలను అలవర్చు కోవాలన్నారు.ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి,శ్రీ సాధు మురళీధర్ రెడ్డి,శ్రీ బండేలా రామ చంద్ర రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



## మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో సీసీ రోడ్లు ప్రారంభం

సంస్థాన్ నారాయణపూర్ సెప్టెంబర్ 21:( వార్త మిర్రర్) నారాయణపురం మండల కేంద్రంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో సిసి రోడ్లు 45 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులచే మంజూరైన సిసి రోడ్లను సోమవారం రోజున ప్రారంభించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ఎంపీడీవో కే నరసింహారావు విచ్చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఈ జానయ్య, పంచాయతీ కార్యదర్శి పగిళ్ల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మందుగుల బాలకృష్ణ,ఉప్పల లింగస్వామి,గుత్తా ప్రేమ్ చందర్ రెడ్డి,బిక్షపతి నాయక్,మండల పార్టీ అధ్యక్షుడు కరంటోత్ శ్రీనివాస్ నాయక్,జక్కిడి చంద్రారెడ్డి, కోన్ రెడ్డి నర్సింహ, అందే యాదయ్య ఉప్పల నాగరాజు, రవి, వనం వెంకటేష్, బల్గురు శివ,సిహెచ్ అంజయ్య, సిహెచ్ శీను,అంతటి ఇస్తారి,గోపాల్, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు




## మన్సురాబాద్ బచ్పన్ స్కూల్లో గ్రాండ్ పేరెంట్స్ డే వేడుకలు

ఎల్బీనగర్, 21 అక్టోబర్ మన్సురాబాద్ రాగాల ఎన్క్లేవ్ లోని బచ్పన్ అకాడమిక్ హైట్స్ స్కూల్లో గ్రాండ్ పేరెంట్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బచ్పన్ స్కూల్స్ తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల రీజినల్ డైరెక్టర్ కె. శ్రీకాంత్ రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ కే. రూపా రెడ్డి, బచ్పన్ స్కూల్ ప్రిన్సిపల్, రీజినల్ అకాడమిక్ కోఆర్డినేటర్ సునీత శ్రీనివాస్ లు జ్యోతి ప్రజ్వలన చేసి పేరెంట్స్ డే వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిధులు హాజరైన శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ పేరెంట్స్ డే వేడుకల సందర్భంగా చిన్నారి విద్యార్థులతో అమ్మమ్మలు, నానమ్మలు, తాతయ్యలు చనువుగా ఉంటారని గుర్తు చేశారు.ఈ సందర్భంగా విద్యార్థుల నానమ్మలు, అమ్మమ్మలు, తాతయ్యలకు నిర్వహించిన ఆటల పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి పాఠశాల యజమాన్యం బహుమతులను అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల యజమాన్యం గ్రాండ్ పేరెంట్స్ కి మెమొంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బచ్పన్ స్కూల్ అడ్మిని బృందం, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.



## ముత్యాలమ్మ గుడి లోని అమ్మవారి విగ్రహంపై పైదాడి చేసిన ఉగ్రముకలను కఠినంగా శిక్షించాలి

### - నిరసన వ్యక్తం చేసిన రంగారెడ్డి జిల్లా కోర్టు న్యాయవాదులు

ఎల్బీనగర్, 21 అక్టోబర్ సికింద్రాబాద్ కుమ్మరిబస్తి ముత్యాలమ్మ అమ్మవారి విగ్రహ0 పై దాడికి పాల్పడిన ఉగ్రముక పై కఠిన చర్యలు తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా కోర్టు న్యాయవాదులు నిరసన వ్యక్తం చేశారు. వరుసగా హైంథవ సంస్కృతి పై దాడి చెస్తున్న నింధితులను శిక్షించడం మానుకొని, అత్యుత్సాహం ప్రదర్శిస్తున్న పోలీసులు ఈనెల 19 న నిరసన వ్యక్తం చేస్తున్న హింధువులపై లాటి చార్జి చేయడం అమానుష చర్య అని ఈ సందర్భంగా న్యాయవాదులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సినియర్ న్యాయవాది శ్రీనాథ్, రంగారెడ్డి జిల్లా న్యాయవాదులు ప్రదీప్, రంగా ప్రవిణ్ కుమార్, నరేష్, శ్రీకాంత్, పరమేశ్ మరియు మహిళా న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.



## పేదింటి ఆడబిడ్డలకు వరం "కళ్యాణ లక్ష్మి"

కల్వకుర్తి అక్టోబర్ 21 వార్త మిర్రర్ ప్రతినిధి:–కళ్యాణ లక్ష్మి చెక్కులు నిరుపేదలకు వరం లాంటిది అని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.కల్వకుర్తి నియోజకవర్గం లో కడ్తాల్,ఆమనగల్ మండలాలలో వివిధ గ్రామాల లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రజా పాలన చేస్తుందన్నారు.పేద మధ్యతరగతి ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి ఎంతో ఆసరాగా ఉంటుందని కల్వకుర్తి నియోజకవర్గం ప్రజలకు చెక్కులు త్వరగా మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేకంగా ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం తాండ్ర గ్రామపంచాయతీలో ఎస్సీ కాలనీలో పలు అభివృద్ధి పనులకు శంకు స్థాపన చేశారు.అదేవిధంగా యంగంపల్లి గ్రామంలో మత్సకారుల ఆధ్వర్యంలో చెరువులో చేప పిల్లలను వదిలారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా మత్స్య కారుల ఆర్థిక పురోగతి కోసం ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు,మత్స్య సంఘం అధ్యక్షులు, కార్య కర్తలు, తదితరులు పాల్గొన్నారు



## చేప పిల్లల పంపిణీ మత్స్యకారులకు వరం.

కల్వకుర్తి అక్టోబర్ 21 వార్త మిర్రర్ ప్రతినిధి:– మత్స్యకారుల అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం పనిచేయాలని జీడిపల్లి గ్రామ మత్సకార సంఘం అధ్యక్షుడు యం శ్రీనివాసులు ముదిరాజ్ కోరాడు. జీడిపల్లి గ్రామంలో ఎర్రగుంట, పోసాని కుంట లో చేప పిల్లలను మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు ఆధ్వర్యంలో చేపలను కుంటలో విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగ మాట్లాడుతూ చేప పిల్లల పంపిణీ మత్స్యకారులకు వరం అని రాబోయే రోజుల్లో చేప పిల్లల పెరిగి మత్స్యకారులకి ఎంతో ఉపాధిని కలిగిస్తుందని అని తెలిపారు. అదేవిధంగా మత్స్య కారులకి సబ్సిడీపై రావలసిన వాహనాలు,వలలు,తెప్పలు అనేక సామాగ్రి కోసం అధికారులతో మాట్లాడి తేవడానికి కృషి చేస్తానని మత్స్యకార సహకార సంఘం అధ్యక్షులు తెలియజేశాడు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కల్పనాకృష్ణయ్య, పల్లెమౌని ఆంజనేయులు,గొర్ల సుధాకర్, గొర్ల బండిగయ్య,పల్లెమౌని రామకృష్ణ, గొర్ల శంకర్ ,కెంచ తిరుపతయ్య,ఎముక వెంకటేష్, గొర్ల సుల్తాన్,తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బాలు నాయక్

చందంపేట అక్టోబర్ 21 వార్త మిర్రర్ :

చందంపేట మండలంలోని పోలేపల్లి గ్రామం వద్ద పీఏసీఎస్ చైర్మన్ జాల నర్సింహా రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.అనంతరం ఎమ్మెల్యే ని పీఏసీఎస్ చైర్మన్,డైరెక్టర్లు శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల బాగు కోసం నిరంతరం కృషి చేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని, వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీ తెలంగాణ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ఇస్తుందని తెలిపారు.రైతులకు ఆనాడు లక్ష రుణమాఫీ,నేడు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానిదే అని,భారతదేశానికే అన్నం పెట్టే ధాన్యగారంగా తెలంగాణ రాష్ట్ర%శీ% మారుతుందని తెలిపారు.ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులెవ్వరు దళారులను నమ్మి మోసపోవద్దు అని సూచించారు.రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సిబ్బందిని ఆదేశించారు, వాతావరణంలో జరుగుతున్న మార్పులను దృష్టిలో పెట్టుకొని అధికారులు త్వరగా ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని సూచించారు.కొనుగోలు కేంద్రాలు మోసాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, పీ ఏ సీ ఎస్ చైర్మన్ జాల నర్సింహా రెడ్డి,వైస్ చైర్మన్ లచ్చీరామ్



నాయక్,మండల పార్టీ అధ్యక్షులు బాద్య నాయక్,మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య,మాజి కో ఆప్షన్ సభ్యులు సాదిక్,మాజి ఎంపీపీలు పార్వతి చందు నాయక్,ముత్యాల సర్వయ్య,మాజి ఎంపీటీసీలు మంజుల మోతిలాల్ నాయక్, మహాలక్ష్మయ్య, సీనియర్ నాయకులు రామకృష్ణ రెడ్డి, యుగంధర్ రెడ్డి,సూర్య నాయక్,ఎడ్ల రాములు, భరత్ ,మాజి సర్పంచులు కోరుట్ల మల్లా రెడ్డి,నోముల వెంకటయ్య, శంకర్ రావు,విజయ్ నాయక్,కిషన్ నాయక్,రాములు,మాజి ఉప సర్పంచ్ ధర్మ నాయక్, రవి నాయక్, రమేష్,పగిళ్ళ నర్సింహా,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు సాయి రాథోడ్, బాబు రామ్ నాయక్,సుభాష్ నాయక్ ,మధు, ఎంపీడీవో లక్ష్మి, తహసీల్దార్ శ్రీనివాసులు, ఏఓ లక్పతి నాయక్, ఏఈఓ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో మోసాలకు పాల్పడితే చర్యలు తప్పవు

### ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బాలునాయక్

నేరేడుగొమ్ము అక్టోబర్ 21 వార్త మిర్రర్ నేరేడుగొమ్ము మండల పరిధిలోని పేర్వాల గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.అనంతరం ఎమ్మెల్యే ని పీఏసీఎస్ చైర్మన్,డైరెక్టర్లు శాలువాతో సత్కరించారు .రైతుల పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మోసాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు తప్పవని ఎమ్మెల్యే బాలు నాయక్ హెచ్చరించారు.రైతును రాజును చేయాలన్న దృఢ సంకల్పంతో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం పాటుపడుతుందని తెలిపారు. రైతు పండించిన ధాన్యానికి మద్దతు ధర ఇవ్వడంతో పాటు సన్నధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ అందించి రైతు పక్షపాతిగా సీఎం రేవంత్ రెడ్డి రైతులకు అండగా నిలిచారని తెలిపారు. ప్రభుత్వం ప్రారంభించిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యానికి సరైన మద్దతు ధర ఉంటుందని అన్నారు. నాణ్యత లోపం పేరుతో రైతులను మోసం చేస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.రైతు పండించిన ఏ గ్రేడు ధాన్యానికి 2320, సీ గ్రేడు ధాన్యానికి 2300 ప్రభుత్వం మద్దతు ధర అందిస్తుందని తెలిపారు. తేమశాతం 17 వరకు ఉండాలని, కల్లాల వద్దే ధాన్యాన్ని ఆరబెట్టి, తూర్పార బట్టి కొనుగోలు కేంద్రాలకు



తీసుకురావాలని రైతులకు సూచించారు. కాంట అయిన 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు.ధాన్యం కొనుగోళ్లతో గత ప్రభుత్వం రైతులను మోసం చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, పీఏసీఎస్ చైర్మన్ కొండ్ర శ్రీశైలం యాదవ్, జాల నర్సింహా రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య,మండల పార్టీ అధ్యక్షులు లోకాసాని కృష్ణయ్య, మాజీ ఎంపీపీ బిక్కు నాయక్, సీనియర్ నాయకులు యుగంధర్ రెడ్డి, రమేష్ నాయక్,యువజన విభాగ నాయకులు సుజీత్,సుభాష్ నాయక్,రైతులు,తహసీల్దార్ శ్రీరాములు, ఎంపిడిఓ తదితరులు పాల్గొన్నారు.



## సబ్ కలెక్టర్ లో జరిగిన ప్రజావాణిలో నాలుగు ఫిర్యాదులు

మిర్యాలగూడ అక్టోబర్ 21:–( వార్త మిర్రర్) మిర్యాలగూడ సబ్ కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి 4 ఫిర్యాదులు వచ్చాయి. సబ్ కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్ శర్మ ఫిర్యాదులు స్వీకరించారు, సంబంధిత శాఖ అధికారులకు అందజేశారు. కార్యక్రమంలో మిర్యాలగూడ తహసీల్దార్ ఎన్. హరిబాబు, డివిజనల్ పంచాయతీ అధికారి రాఘవరావు, ఎంపీడీఓ ఎం. శేషగిరిశర్మ, ఏడిఏ బి. దేవ్ సింగ్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ గేతావని, ఆర్ అండ్ బి డిఇఇ బషీర్ బేగ్, నీటిపారుదల ఏఈ అహ్మదుల్లా, అగ్నిమాపక అధికారి యాదగిరి, హార్టికల్చర్ ఆఫీసర్ షేక్ నసీమాలు పాల్గొన్నారు.




## దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పోలీస్ సంస్కరణ వేడుకలు

దేవరకొండ అక్టోబర్ 21 వార్త మిర్రర్ దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం నాడు స్పోర్ట్స్ భవనంలో అధ్యక్షుడు ఎన్ విటీ లీగల్ అడ్వైజర్ ఉమా మహేష్ సభ్యులతో కలిసి పోలీస్ అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అధ్యక్షుడు ఎన్ విటి మాట్లాడుతూ సమాజంలో శాంతి భద్రతలను కాపాడడమే లక్ష్యంగా పోలీసులు విధులు నిర్వహిస్తారనీ, అని ఆయన అన్నారు.దేశ సరిహద్దుల్లో సైనికులు దేశ రక్షణ కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు తమ ప్రాణాలను అర్పిస్తున్నారు అని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, బత్తుల అమర్, భాస్కర్ రెడ్డి, తాళ్ల సురేష్, వేముల రాజు, కృష్ణ, కరాటే మాస్టర్ శ్రీను, బొడిగ వెంకటేష్, గోపాల్, నగేష్, డాన్స్ మాస్టర్ జగన్, జమీర్, శ్రీకాంత్, హరికృష్ణ, మెటిల్డ స్కూల్ పి ఈ టి సంధ్య, అజయ్ చంద్ర, రమేష్ ,రాజు, రవి కిరణ్ ,రాజ్ కుమార్, విద్యార్థులు క్రీడాకారులు కళాకారులు పాల్గొన్నారు.



## ఇంటి ముందు పార్కు చేసిన కారు ఉదయం చోరీ

మిర్యాలగూడ అక్టోబర్ 21:– (వార్త మిర్రర్) మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నందిపాడులో ఇంటి ముందు పార్క్ చేసిన మారుతీ స్విఫ్ట్ డిజైర్ కారు సోమవారం చోరికి గురైందని కారు యజమాని బి.రామాంజనేయులు రూరల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. మిర్యాలగూడ హెచ్డిఎఫ్సి లో స్టాఫ్ సపోర్ట్ విధులు నిర్వర్తిస్తున్న ఆయన కారుపై కవర్ కప్పి బ్యాంకుకు వెళ్లారు. ఆయన భార్య ఉదయం 11: 30గంటలకు లేదని చెప్పడంతో వెతికినా అనంతరం ఫిర్యాదు చేసినట్టు తెలిపారు.






## కార్మిక సమస్యల పరిష్కారానికి ఏఐటీయూసీ కృషి

మందమర్రి అక్టోబర్ 21: వార్త మిర్రర్ ప్రతినిధి సింగరేణి కార్మిక వర్గం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటియుసి)ని నమ్మి గురుతర బాధ్యతను అప్పగించారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా, కార్మిక సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, సమస్యల పరిష్కారానికి ఏఐటియుసి కృషి చేస్తుందని యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ తెలిపారు. సోమవారం ఆయన ఏరియాలోని కేకే 5 గనిని సందర్శించి, కార్మికులను కలిసి, కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ, గత ఐదు, పది సంవత్సరాలుగా ఎస్డిఎల్ యంత్రాలపై పనిచేస్తున్న ఉద్యోగులకు పదోన్నతులు ఇవ్వకుండా యాజమాన్యం ఇబ్బందుల గురిచేస్తుందని, ఇది సరైన పద్ధతి కాదన్నారు. వెంటనే వారికి పదోన్నతి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ, గని యాజమాన్యానికి వినతిపత్రం అందజేశారు. అదే విధంగా త్వరలోనే అన్ని కేటగిరి కార్మికులకు పదోన్నతి అందజేయాలని డిమాండ్ చేశారు. పెర్క్స్ పై ఐటి రియింబర్స్మెంట్, కార్మికుల సొంతింటి పథకం కొరకు ఏఐటియుసి పట్టుదలతో ఉందని, కార్మికుల మద్దతు వాటిని ఎలాగైనా సాధిస్తామని భీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్, బ్రాంచ్ అసిస్టెంట్ కార్యదర్శి సోమిశెట్టి రాజేశం, జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్, గని పిట్ కార్యదర్శి గాండ్ల సంపత్ కుమార్, మైనింగ్ స్టాఫ్ పిట్ కార్యదర్శి బానోతు నాగేశ్వరరావు, నాయకులు ప్రేంలాల్, భూక్య రాజేందర్ నాయక్ , హేమచందు, భగవాన్ రెడ్డి, జి రాంబాబు, సాదుల సంపత్ లు పాల్గొన్నారు.



## శ్రీ బీరప్ప స్వామి కామరాతిదేవి విగ్రహ ప్రతిష్టాపన లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

వార్త మిర్రర్ ( రంగారెడ్డి జిల్లా ప్రతినిధి ) .. అక్టోబర్ 21= మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ శ్రీ బీరప్ప స్వామి కామరాతిదేవి విగ్రహ ప్రతిష్టాపన కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న రాజ్యసభ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వైస్ చైర్మన్ చిగిరింత నరసింహా రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు దేపా భాస్కర్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి,నవారు మల్లారెడ్డి స్థానిక కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్ రెడ్డి, మనోహర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, మధుసూదన్, నాయకులు రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, గౌర శ్రీనివాస్, ఎర్ర జైహింద్, గట్టు బాలకృష్ణ, విజయ్ కుమార్, శ్రీరామ్ రెడ్డి, పుట్టగళ్ల జగన్, పెద్దబావి సమరసింహ రెడ్డి, బాలింగని జంగయ్య, ఆనంద్ రెడ్డి, , పెద్దబావి బాబు, సుభాన్ యాదవ్, విజయ్, బంగారి అశోక్, వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## గంజి గణేష్ మృతదేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

దేవరకొండ అక్టోబర్ 21 వార్త మిర్రర్ :దేవరకొండ పట్టణంలోని 13వ వార్డుకు చెందిన గంజి గణేష్ మృతి బాధాకరం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.సోమవారం దేవరకొండ పట్టణంలో గణేష్ మృతి దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూగణేష్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.గణేష్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ఆయన వెంట పగడిమర్రి నాగరాజు, పులిజల జానీ, పగిడిమర్రీ సతీష్, బొడ్డుపల్లి కృష్ణ, వద్య బాలు,తదితరులు ఉన్నారు.



## తెలంగాణ వాలీబాల్ జోనల్ స్థాయికి ఆదర్శ పాఠశాల విద్యార్థి ఎంపిక

నేరేడు గోమ్ము అక్టోబర్ 21 వార్త మిర్రర్ :

నేరేడు గోమ్ము మండల కేంద్రంలో ఆదర్శ ఉన్నత పాఠశాలలో 9 వ తరగతి చదువుతున్న నేనావత్ ప్రసాద్ తెలంగాణ వాలీబాల్ జోనల్ స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా సోమవారం నాడు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ నేనావత్ లాలు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 27న నల్లగొండ లోజరిగే జోనల్ స్థాయి పోటీలలో ఎంపికైన పాఠశాల విద్యార్థి నేనావత్ ప్రసాద్ ఆ పోటీలలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి విజేతగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. దాంతోపాటు చదువుకున్న పాఠశాలకు కూడా మంచి పేరు తీసుకురావాలని క్రీడలు మానసిక ఉల్లాసానికే కాకుండా వారి జీవిత ఆశయాలకు కూడా దోహదపడతాయని ప్రిన్సిపాల్ అన్నారు. వారితోపాటు పాఠశాల అధ్యాపక బృందం పీడీ కేతావత్ శ్రీను నాయక్ విద్యార్థికి శుభాకాంక్షలు తెలియజేశారు.



## సింగరేణికి మంచి రెస్క్యూ సేవలు అందించాలి

మందమర్రి అక్టోబర్ 21: వార్త మిర్రర్ ప్రతినిధి

సింగరేణి రెస్క్యూ సిబ్బంది సేవలు అభినందనీయమని, ముందు ముందు సైతం సింగరేణికి మంచి రెస్క్యూ సేవలు అందించాలని సింగరేణి ఏరియా జిఎం జి దేవేందర్ కోరారు. ఇటీవల నిర్వహించిన రెస్క్యూ పోటీలలో బహుమతులు గెలుపొందిన సిబ్బందిని సోమవారం ఆయన ఏరియా జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో అభినందించి, శాలుదనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, అక్టోబర్ 15 నుండి 17 వరకు ఆర్జిత 2ఏరియాలోని రెస్క్యూ స్టేషన్ ఆవరణలో నిర్వహించిన జోనల్ మైన్స్ రెస్క్యూ పోటీలలో ఏరియా ఉత్తమ ఫస్ట్ ఎయిడ్, ఉత్తమ సెకండ్ రెస్క్యూ, రికవరీ తోపాటు ఓవరాల్ గా మూడవ బహుమతులను గెలుపొందడం అభినందనీయమని తెలిపారు. అదేవిధంగా దన్బార్ లో జరుగు ఆల్ ఇండియా మైన్స్ రెస్క్యూ పోటీలు- 2024 ఏరియా నుండి బెల్లంపల్లి రీజియన్ రెస్క్యూ స్టేషన్ నుండి కె గణేష్ రామన్, సాంబశివుడు పాల్గొననున్నారని, వీరికి శిక్షణ ఇచ్చిన టీం సభ్యులు రెస్క్యూ బ్రిగేడ్ సభ్యుడు టి సంపత్, శ్రీరామ్, జె వెంకటేష్, ఎన్ మనోహర్ లను జిఎం అభినందించారు. ఈకార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం రాజేశ్వర్ రెడ్డి, బిపిఏ రీజియన్ ఎంఆర్ఎస్ ఇంచార్జ్ ఏ రామ్మోహన్, డివైపిఎం మైత్రేయ బందు, రెస్క్యూ టీమ్ కెప్టెన్ కే గణేష్ రామన్, రెస్క్యూ బృందం సభ్యులు పాల్గొన్నారు.



## త్రినేత్ర మెడికల్ జనరల్ స్టోర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే బాలు నాయక్

చందంపేట అక్టోబర్ 21 వార్త మిర్రర్

చందంపేట మండల పరిధిలోని పోలేపల్లి చౌరస్తాలో ఏర్పాటు చేసిన త్రినేత్ర మెడికల్ జనరల్ స్టోర్ ప్రథమ చికిత్స షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై,త్రినేత్ర మెడికల్ జనరల్ స్టోర్ ప్రథమ చికిత్స ఆస్పత్రి ను ప్రారంభించి,షాప్ యజమానికి శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.అనంతరం ఎమ్మెల్యే ను యజమాని శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, పిఎసిఎస్ చైర్మన్ జాల నర్సింహా రెడ్డి,డాక్టర్ వేణుధర్ రెడ్డి,మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య, కోరేట్ల మల్లా రెడ్డి, సీనియర్ నాయకులు యుగంధర్ రెడ్డి,రామకృష్ణ రెడ్డి,యువజన విభాగ నాయకులు బాబు రామ్, సాయి రాథోడ్, సుభాష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అందరి సహకారంతో ఇందిరమ్మ రాజ్యం

### ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, అక్టోబర్ 21:- (వార్త మిర్రర్) వేములపల్లి మండలం ప్రజా సమస్యలపై ప్రజా పాలనలో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ వేములపల్లి మండల కార్యాలయంలో అధికారులతో కలసి ఇప్పటివరకు ప్రజా పాలనలో సేకరించిన దరఖాస్తులపై సమీక్ష సమావేశం నిర్వహించారు.అన్ని శాఖల అధికారులకు వచ్చిన ఫిర్యాదులు ఇప్పటివరకు పరిష్కరించిన సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందితేనే నియోజకవర్గం , రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే గ్రామ పంచాయితీ కార్యదర్శిల పాత్ర చాలా కీలకమన్నారు. వేములపల్లి మండలంలో ధాన్యం పండించే రైతులు అధికమని ధాన్యం కొనుగోలు విషయంలో రైస్ మిల్లులకు తరలించే విషయంలో ఎలాంటి ఇబ్బందులు పడకుండా అధికారులు అందరూ గ్రామాల్లో రైతులకు నిత్యం అందుబాటులో ఉండాలన్నారు. రైతులకు రవాణా విషయంలో ఎటువంటి సమస్యలు లేకుండా ప్రమాదాలు జరగకుండా రహదారులు అన్ని మరమ్మతు పనులు చేయాలని ఆర్ అండ్ బి, నీటిపారుదల శాఖ అధికారులకు సూచించారు.అనంతరం ప్రజలతో, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి వారి నుంచి ఫిర్యాదులు సేకరించి మాట్లాడుతూ ప్రజలు, రైతులు తమ సమస్యలు పరిష్కారం కోసం మిర్యాలగూడ పట్టణం వరకు దూర ప్రయాణాలు చేసి ఇబ్బంది పడుతున్నారు అలా



వారికి ఇబ్బంది కలగకుండా అధికారులను వారి దగ్గరకి తీసుకొని రావాలని అనే లక్ష్యంతో ఏర్పాటు చేసిందే ప్రజా సమస్యలపై ప్రజా పాలన కార్యక్రమం ప్రతీ వారం ఆయా మండలాల అధికారుల సమక్షంలో కొనసాగుతుందన్నారు.అధికారులు ఫిర్యాదులు తీసుకోడమే కాదు వాటి పరిష్కారం కూడా వేగంగా జరగాలన్నారు. ఇందిరమ్మ రాజ్యం నిర్మాణం జరగాలంటే ప్రజా పాలన విజయవంతంగా నిర్వహిస్తూ, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.




## ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలి

మందమర్రి అక్టోబర్ 21: వార్త మిర్రర్ ప్రతినిధి

సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో ఏఐటీయూసీ సింగరేణి కార్మికులకు అనేక హామీలు ఇచ్చిందని, కార్మికులకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని సింగరేణి మైనర్స్, ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ (హెచ్ఎంఎస్)ఏరియా ఉపాధ్యక్షుడు జె శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గుర్తింపు సంఘమైన ఏఐటియుసి మొన్నటి వరకు గుర్తింపు పత్రం రాలేదని కుంటి సాకులు చెబుతూ, పది నెలలు గడిచిన ఉలుకు పలుకు లేదని, గుర్తింపు పత్రం వచ్చి నెల దాటిన ఇప్పటివరకు ఎటువంటి హక్కుల పైన సరైన స్పష్టత లేదని ఆరోపించారు. ఇంతవరకు స్ట్రక్చర్ సమావేశాలు లేవని, మిగిలిన ఏడాదిన్నర కాలంలో ఏం హక్కులు సాధిస్తారో, ఉన్న హక్కులు ఊడగొడతారో అనే అయోమయంలో కార్మికులు ఉన్నారన్నారు. కొత్త కొత్త ఉత్తర్వులతో కార్మికులు భయాందోళనలో ఉన్నారన్నారు. పెర్క్ పై ఐటి రియింబర్స్మెంట్ ఏమైందని, కార్మికుడి సొంతింటి కల ఎక్కడికి పోయిందని, కార్పొరేట్ వైద్యం ఎక్కడ ఉందని, నూతన గనులేవి, నూతన పనులేవని ప్రశ్నించారు. గడిచిన 10 ఏండ్ల లో ఒక్క గనిని సైతం తెరవలేదని, కానీ పది గనుల వరకు మూతపడడం వలన యువతకు భవితే లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు పెరగాల్సిందిపోయి తరగిపోయారని, యువకులు నిరుద్యోగంతో విలవిల్లాడుతున్నారని తెలిపారు. జిపి రావ్ హయాంలో మరొకసారి కనీసం 10,000 మంది యువకులకు పరుగు పందెంతో ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సింగరేణి రావాల్సిన 34 వేల కోట్ల రూపాయల బకాయిలను వెళ్లే చెల్లించాలని కోరారు. ఏరియా బ్రతకాలంటే ఆర్కే ఓసిపి, కేకే 6, శ్రావణపల్లి ఓసిపి లను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కేంద్ర కమిటీ నాయకులు వెల్ది సుదర్శన్, నాయకులు ఎర్ర శ్రీనివాసరెడ్డి, చొప్పరి రామస్వామి, సంతోష్ లు పాల్గొన్నారు.

## బీజేపి నేత గణేష్ ముదిరాజ్ కు సతీ వియోగం



సికింద్రాబాద్, వార్త మిర్రర్.......బీజేపీ మహంకాళి సికింద్రాబాద్ జిల్లా ఓబిసి మోర్చ ప్రధాన కార్యదర్శి సుక్క గణేష్ ముదిరాజ్ కు సతీ వియోగం కల్గింది. సుక్క అర్చన(47) గత కొంత కాలంగా ఊపిరితిత్తుల సమస్యతో బాదపడుతూ ఏఐజి హాస్పిటల్ లో చికిత్స తీసుకుంటుంది. సోమవారం తెల్లవారుజామున హాస్పిటల్లో తుదిశ్వాస విడిచింది. తార్నాక డివిజన్ లాలాపేట ఇందిరానగర్ లోని గణేష్ ముదిరాజ్ నివాసానికి సుక్క అర్చన పార్థీవ దేహాన్ని తరలించారు. ఈ సందర్భంగా బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, తార్నాక మాజీ కార్పొరేటర్ ఆలకుంట సరస్వతిహరి, సీతాఫల్మండి కార్పొరేటర్ సామల హేమ, అడ్డగుట్ట కార్పొరేటర్ లింగానీ లక్ష్మీప్రసన్న, వివిధ పార్టీలకు చెందిన స్థానిక నాయకులు అర్చన పార్థీవ దేహం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. సుక్క గణేష్ ముదిరాజ్ కుటుంభాన్ని పరామర్శించి సానుభూతి ప్రకటించారు. కుటుంభ సభ్యులు విదేశాల నుంచి రావాల్సి ఉన్న నేపద్యంలో సుక్క అర్చన అంత్యక్రియలు మంగళవారం ఉదయం 11 గంటలకు లాలాపేటలోని హిందూ స్మశాన వాటికలో జరుగనున్నట్లు కుటుంభ సభ్యులు తెలియజేశారు.



## ఘనంగా దేవరకొండలో పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవం

### పోలీస్ అమరవీరుల త్యాగాలకు గుర్తుగా కొవ్వొత్తుల ర్యాలీ

దేవరకొండ అక్టోబర్ 21 వార్త మిర్రర్ పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని సోమవారం నాడు పట్టణంలోని పోలీసు అమరవీరులకు వారి త్యాగాలకు గుర్తుగా కొవ్వొత్తుల ర్యాలీ ని మీనాక్షి సెంటర్ నుండి స్థానిక బస్టాండ్ వరకు నిర్వహించారు. అనంతరం ఎస్సై అజ్మీరా రమేష్ మాట్లాడుతూ పోలీసులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులలో అసువులు బాసి న పోలీసు అమరవీరుల త్యాగాల ఫలితమే పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవం అని వారు తెలిపారు.పోలీసులు ప్రజా రక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధులు నిర్వర్తిస్తున్నారని అని ఆయన అన్నారు.అమరులైన పోలీసుల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రజా స్వామ్యవ్యవస్థలో పోలీసుల పాత్ర కీలకమని శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజలకు రక్షణ కల్పించడంలో పోలీసులు తమ ప్రాణాలను ఫణంగా పెడుతున్నారన్నారు అని ఆయన పేర్కొన్నారు.ప్రతి పోలీసు దేశానికి వెన్నెముకలాంటి వారనీ వారు చేసిన త్యాగాలు ఎప్పటికీ మరువలేమని ఆయన అన్నారు.అనంతరం గౌరవ వందనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ, పోలీసులు, సామాజికవేత్తలు స్టూడెంట్ ఆర్గనైజేషన్ కమిటీ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు అందుబాటులో ఉంటూ సేవలందించాలి

### - దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

దేవరకొండ అక్టోబర్ 21 వార్త మిర్రర్ :దేవరకొండ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మొదటి పాలక వర్గ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు,రైతులకు ఎప్పటికప్పుడు వివరించాలి అన్నారు.కొత్త వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక వర్గం రైతులకు అందుబాటులో ఉంటూ సేవలందించాలని దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా పిఎసిఎస్ చైర్మన్ జాల నర్సింహా రెడ్డి,పాలక వర్గ డైరెక్టర్లు,మార్కెట్ కమిటీ సెక్రెటరీ కిరణ్ కుమార్, అగ్రికల్చర్ ఏడీ శ్రీలక్ష్మి పాల్గొన్నారు.



## గ్రామాలలో ఎవరు మద్యం అమ్మిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవు

### - చౌటుప్పల్ సిఐ మన్మధ కుమార్

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి అక్టోబర్ 21

చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధి తాళ్లసింగారం గ్రామంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు మునుగోడు నియోజకవర్గం లో పూర్తిగా బెల్ట్ షాపులను తొలగించాలని నిర్ణయం మేరకు తాళ్లసింగారం గ్రామంలో స్వచ్ఛందంగా మహిళలు స్థానిక పోలీసులు, నాయకుల సహకారంతో బెల్ట్ షాప్ యజమానులకు హెచ్చరించడం జరిగినది. మన గ్రామంలో బెల్టుషాపులో మద్యము అమ్మినచో చట్టారీత్య చర్యలు తీసుకోవాలని పోలీసులని మహిళలు కోరడం జరిగినది. స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ సీఐ మన్మధ కుమార్ మాట్లాడుతూ బెల్ట్ షాపులు గ్రామంలో ఎవరు అమ్మిన నిర్వహించిన వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్,గ్రామ శాఖ అధ్యక్షుడు దొనకొండ కృష్ణ,ఎస్సై లక్ష్మణ్,మహిళా సంఘం అధ్యక్షులు బోడిగే కవిత,దొనకొండ మంజుల,సుక్క సంగీత, సుజాత, మండారి మార్కుడి బాలయ్య, నల్ల గణేష్, ఊదరి నరసింహ, దొనకొండ కృష్ణ, దొనకొండ నరసింహ, మట్టపల్ల శ్రీశైలం,సుక్క నరసింహ, మారయ్య, సుక్క కృష్ణ,జనార్ధన్, అంజయ్య,లక్ష్మయ్య, ఓలమ్మ, జయమ్మ,తదితరులు పాల్గొన్నారు..



## ప్రభుత్వ ఉద్యోగ నియామకాలల్లో బీసీలకు అన్యాయం చేసే జీవో 29ను రద్దు చేయాలి.

### - గ్రూప్ వన్ మెయిన్ ఎగ్జామ్ వాయిదా వేయాలి. డా, ర్యాకల శ్రీనివాస్ డిమాండ్

భువనగిరి యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధితెలంగాణ ప్రభుత్వం గ్రూప్ వన్ సెలక్షన్ విధానం కొత్తగా తీసుకువచ్చిన పీజీపీఎస్సీ జీవో 29 వల్ల మెరిటేరియన్స్ రిజర్వేషన్ క్యాండీ డేట్ లకు తీవ్ర ఇబ్బందులు తీవ్ర అన్యాయం జరుగుతుందని వార్త మిర్రర్ ప్రతినిధితో డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్1 సెలక్షన్ విధానం కొత్తగా తీసుకోవచ్చిన టీజీపీఎస్సీ జీవో 29 వల్ల మెరిటేరియస్ రిజర్వేషన్ క్యాండి డేట్లకు తీవ్ర ఇబ్బందులు తీవ్ర అన్యాయం జరుగుతుందని వివరించారు. ఓపెన్ కేటగిరీలో రిజర్వేషన్ వర్గాలకు ఉద్యోగాలు రాకుండా జీవో తీసుకువచ్చారని బీసీల ఊసే లేదని తెలిపారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ వల్ల కూడా బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆయన చెప్పారు. యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ ర్యాకల శ్రీనివాస్